

అలీ ఖమేనీ అంత్యక్రియలు ఇప్పటికీ జరగలేదు...

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



చీకట్లో చంపడం, పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారింది


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 55 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 22-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

- కాల్పుల విరమణ పొడిగించడం ఇష్టంలేదన్న ట్రంప్
- ఇరాన్‌కు చర్చలు తప్ప మరో మార్గం లేదని వ్యాఖ్య
- విరామ సమయంలో అదనపు ఆయుధాలను సమకూర్చుకుంటామని వెల్లడి



ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాల్పుల విరమణను పొడిగించడం తనకు ఏమాత్రం ఇష్టం లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌కు చర్చలు తప్ప మరో మార్గం లేదని, ఒప్పందం కుదుర్చుకోవాల్సిందేనని తేల్చిచెప్పారు. చర్చల నేపథ్యంలో, ఈ విరామ సమయాన్ని వినియోగించుకుని అమెరికా సైన్యం అదనపు - మిగతా 2 లో

## ఇరాన్‌కు చైనా సాయం



- అమెరికా పట్టుకున్న నౌకతో గుట్టురట్టు?
- హార్మూజ్ జలసంధిలో ఇరాన్‌కు చెందిన నౌకను అడ్డగించిన అమెరికా
- షిప్‌లో క్షిపణుల కోసం రసాయనాలు ఉన్నాయని నిక్కీ హేలీ ఆరోపణ
- చైనా నుంచి వస్తున్న ఈ నౌక ఇరాన్‌కు చైనా సాయానికి నిదర్శనమన్న హేలీ
- అమెరికా చర్యను 'సాయుధ దోపిడీ'గా అభివర్ణించిన ఇరాన్

అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. హార్మూజ్ జలసంధిలో అమెరికా విధించిన దిగ్బంధనాన్ని ఉల్లంఘించి ప్రయాణిస్తున్న ఇరాన్ నౌకను అమెరికా నౌకాదళం స్వాధీనం చేసుకుంది. అయితే, చైనా నుంచి వస్తున్న ఈ నౌకలో క్షిపణుల కోసం ఉద్దేశించిన రసాయన - మిగతా 2 లో

## ఎన్డీయేతోనే తమిళనాడుకు

# పూర్వ వైభవం

- తమిళనాడులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం
- చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి మీడియా సమావేశం
- డీలిమిటేషన్‌పై డీఎంకే, కాంగ్రెస్ తీరును ఎండగట్టిన చంద్రబాబు
- మహిళా రిజర్వేషన్లను అడ్డుకుని దక్షిణాదికి నష్టం చేశారని ఆవేదన
- మాతృభాషను గౌరవిద్దాం.. ఇతర భాషలపై ద్వేషం వద్దని హితవు




అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల కల్పన జరగాలంటే అది ఒక్క ఎన్డీఏతోనే సాధ్యమని, తమిళనాడు రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగల శక్తి ఎన్డీఏ కూటమికి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా

## వెంకట్రామిరెడ్డి డిస్మిస్‌పై తీవ్రస్థాయిలో స్పందించిన జగన్



- ఉద్యోగ సంఘ నేత వెంకట్రామిరెడ్డిని డిస్మిస్ చేసిన సర్కారు... మండిపడ్డ జగన్
- ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వం అణిచివేస్తోందని ఆరోపణ
- హామీలు నెరవేర్చలేక భయంతోనే చంద్రబాబు కక్ష సాధింపు చర్యలు అంటూ ఆగ్రహం
- అశోక్ బాబు విషయంలో ఓ నీతి, ఇతరులకు మరో నీతా అని ప్రశ్న

ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డిని సర్వీసు నుంచి తొలగించడంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. ఎన్నికల్లో ఇచ్చిన - మిగతా 2 లో

## అనకాపల్లిలో రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్

ఈ నెల 23న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు




- అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రీన్యూ భారీ సోలార్ ప్లాంట్
- రూ. 5,400 కోట్ల పెట్టుబడితో ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రం
- ఏప్రిల్ 23న శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఈ ప్రాజెక్టు ద్వారా 2,100 మందికి పైగా ఉపాధి అవకాశాలు

ఏపీలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ సంస్థ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ

## 'న్యాయం జరిగింది, భారత్ మర్చిపోదు'




- పహల్గాం ఉగ్రదాడికి ఏడాది పూర్తి- ఆపరేషన్ సిందూర్‌ను గుర్తుచేసిన ఆర్మీ
- కొన్ని సరిహద్దులను అస్సలు దాటకూడదు
- భారతదేశం మర్చిపోదు
- పహల్గాంలో ఉగ్రదాడికి ఏడాది పూర్తయిన వేళ భారత ఆర్మీ ట్వీట్

జమ్ము కశ్మీరులోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగి ఏడాది పూర్తయిన వేళ ఆపరేషన్ సిందూర్‌ను గుర్తు చేస్తూ భారత ఆర్మీ ఒక - మిగతా 2 లో

## డీల్ కుదరకుంటే బాంబులు

# వేస్తామన్న ట్రంప్

- మరోమారు శాంతి చర్చలకు యూఎస్, ఇరాన్
- కాల్పుల విరమణే లక్ష్యంగా
- పాకిస్థాన్ కు జేడీ వాన్స్, ఖలీబాఫ్
- రీజినల్ అఫీషియల్స్ వెల్లడి




పశ్చిమాసియా ఉద్రిక్తతలు తగ్గించేందుకుగాను, మరో రౌండ్ శాంతి చర్చలు జరిపేందుకు అమెరికా, ఇరాన్ సిగ్నల్ ఇచ్చాయని ఇద్దరు రీజినల్ అధికారులు మంగళవారం తెలిపారు. పాక్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా జరిగిన మొదటి రౌండ్ శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో, తాజా వార్త రావడం గమనార్హం. అయితే ఈ చర్చల సమయం, తేదీకి సంబంధించి అటు అమెరికా కానీ, ఇటు ఇరాన్ కానీ ధ్రువీకరించలేదు. పైగా తమదేశాధికారులు

## కేరళలో ఘోర విషాదం



- బాణసంచా పరిశ్రమలో పేలుడు, 13 మంది మృతి
- త్రిస్సూర్ పూరం వేడుకల్లో భారీ పేలుడు
- ఘటనలో 13 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం
- అప్రమత్తమైన కేరళ ప్రభుత్వం, సహాయక చర్యలు ముమ్మరం
- ఘటనపై విచారణకు ఆదేశించిన అధికారులు

కేరళలోని ప్రసిద్ధ త్రిస్సూర్ పూరం వేడుకల్లో ఘోర విషాదం చోటుచేసుకుంది. బాణసంచా తయారీ కేంద్రంలో - మిగతా 2 లో

## రేవంత్‌కు

# కడుపు మంట.!

- ఢిల్లీ పర్యటనపై హరీష్ రావు కీలక వ్యాఖ్యలు..
- తెలంగాణలో యూత్ సచ్చిపోయిన్రా..?
- ఢిల్లీ పర్యటనపై హరీష్ రావు కీలక వ్యాఖ్యలు.
- జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరికపై కవిత సంచలన వ్యాఖ్యలు..




ముఖ్యమంత్రి రేవంత్ పెట్టే అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, కాళేశ్వరం కేసులపై ఢిల్లీకి వెళ్లి లాయర్లతో చర్చించినట్లు హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. అంతే కాకుండా

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా కేసీఆర్ మరో కీలక సమావేశం ఏర్పాటు



ఈ నెల 27న తెలంగాణ భవన్‌లో అత్యున్నత స్థాయి సమావేశంపార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా భేటీ భవిష్యత్ పోరాటాలకు శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్న గులాబీ బాస్ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల సందర్భంగా, పార్టీ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 27వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో అత్యున్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా ఈ భేటీ జరగనుంది. పార్టీ సభ్యత్వాల పునరుద్ధరణ - మిగతా 2 లో

## కేసీఆర్ ఆదేశాల మేరకే ఢిల్లీకి వెళ్లాను కానీ!: హరీశ్ రావు




తన ఢిల్లీ పర్యటనపై రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని విమర్శ విషయం ఉన్నవారు ఎవరూ ఇలాంటి పనులు చేయరన్న హరీశ్ రావు రేపు సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ ఉందని వెల్లడి తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు తాను ఢిల్లీకి వెళ్లానని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయన - మిగతా 2 లో

## తమిళనాడులో ఊహించని ఫలితాలు వస్తాయి




- ★ కూటముల లెక్కలు, పార్టీల అంచనాలు తారుమారవుతాయన్న విజయ్
- ★ విజిల్ సత్తా ఏమిటో ఫలితాలు చెబుతాయన్న విజయ్
- ★ డీఎంకేను ఇంటికి పంపించేందుకు ఇదే చివరి ప్రచారమన్న విజయ్

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు వస్తాయని, కూటముల లెక్కలు, పార్టీల అంచనాలు ఈ ఎన్నికల్లో

## అనకాపల్లిలో రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్

**మొదటిపేజీ తరువాయి** – పెట్టుబడికి రంగం సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో సుమారు రూ. 5,400 కోట్ల వ్యయంతో సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థ రీన్యూ ఎనర్జీ గ్లోబల్ (=వచీవష) ముందుకొచ్చింది. ఈ మెగా ప్రాజెక్టుకు ఏప్రిల్ 23న ముఖ్యమంత్రి చంద్రబాబు, రీన్యూ సీఈఓ సుమంత్ సిన్హాతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 4,200 కోట్లతో 6 గిగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ ప్లాంట్‌ను, మరో రూ. 1,200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ పవర్ ప్లాంట్‌ను రీన్యూ నిర్మించనుంది. కేవలం 24 నెలల రికార్డు సమయంలోనే ఈ ప్లాంట్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,100 మందికి పైగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సోలార్ పీవీ మాడ్యూల్స్, సెల్స్ తయారీకి అత్యంత కీలకమైన ఇంగోట్స్, వేఫర్లను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా సోలార్ సరఫరా రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ ప్లాంట్ దోహదపడనుంది. 2015 నుంచి రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న రీన్యూ, ఇప్పటికే అనంతపురం జిల్లాలో రూ. 22,000 కోట్లతో దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ కాంప్లెక్స్‌ను నిర్మిస్తోంది. తాజా ప్రాజెక్టుతో కలిపి రాష్ట్రంలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టుతో అనకాపల్లి పారిశ్రామిక ముఖచిత్రం మారనుందని నిపుణులు భావిస్తున్నారు.

## ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి** – ఆయుధ సామాగ్రిని సమకూర్చుకుంటుందని ఆయన తెలిపారు. ఇరాన్‌పై దాడులు తిరిగి ప్రారంభించేందుకు తమ సైన్యం సిద్ధంగా ఉందని, తాను ఆదేశిస్తే అదే జరుగుతుందని హెచ్చరించారు. తదుపరి చర్చల్లో పురోగతి కనిపిస్తే కాల్పుల విరమణను కొనసాగిస్తారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, కాల్పుల విరమణ కొనసాగించాలనుకోవడం లేదని అన్నారు. తమకు అంత సమయం కూడా లేదని తెలిపారు. కాగా, కాల్పుల విరమణ నేడో, రేపో ముగియనుంది.

## తమిళనాడులో ఊహించని ఫలితాలు వస్తాయి

**మొదటిపేజీ తరువాయి** – తారుమారవుతాయని ప్రముఖ సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ అన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. విజిల్ సత్తా ఏమిటో ఫలితాలు చెబుతాయని అన్నారు. ఎన్నికల్లో ఒకప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవని అన్నారు. తరం మారిందని, సంప్రదాయ ఓటింగ్ లెక్కలు ఇప్పుడు చిత్తు కానున్నాయని జోస్యం చెప్పారు. డీఎంకేను ఇంటికి పంపించేందుకు ఇదే చివరి ప్రచారమని, స్టాలిన్ సర్ ఇంటికే పరిమితమవుతారని జోస్యం చెప్పారు. బీజేపీకి చెందిన ఒక మంత్రి తనను నటుడు అంటున్నారని, నేను నటుడిని అన్న మాట వాస్తవమేనని, కానీ రాజకీయాల్లో మాత్రం నటుడిని కాదని అన్నారు. కానీ వీరు రాజకీయాల్లో నటులు అని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామని చెప్పి బీజేపీ నాయకులు నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఒక్కడిని ఓడించడం కోసం అందరూ ఏకమయ్యారని వ్యాఖ్యానించారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా కేసీఆర్ మరో కీలక సమావేశం ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి – కార్యక్రమంపై కేసీఆర్ ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని రీ-ఆర్గనైజ్ చేసే దిశగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జెడ్పీ మాజీ చైర్మన్లను ఆహ్వానించారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, భవిష్యత్ పోరాటాల కోసం శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ముఖ్యంగా రజతోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా ఒక భారీ యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించే అవకాశం ఉంది.

## వెంకట్రామిరెడ్డి డిస్మిస్‌పై తీవ్రస్థాయిలో స్పందించిన జగన్

మొదటిపేజీ తరువాయి – హామీలను నెరవేర్చాలని అడిగినందుకే ప్రభుత్వం కక్ష సాధించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలు, పీఆర్సీ, ఐఆర్ వంటివి అమలు చేయాలని కోరడమే వెంకట్రామిరెడ్డి చేసిన నేరమా అని జగన్ ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రశ్నించే గొంతుకలను 'రెడ్ బుక్' రాజ్యాంగంతో అణిచివేయాలని చూస్తున్నారని విమర్శించారు. గతంలో సీఎం స్థాయిలో అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారని ఓ సీఐ బాధపడితే, ఆయన్ను కూడా ఉద్యోగం నుంచి తొలగించడం చంద్రబాబు నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు. గతంలో ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షుడిగా ఉన్న అశోక్ బాబు, ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూనే కర్ణాటకలో బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారం చేసినప్పుడు ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోలేదని జగన్ నిలదీశారు. తమ వారికి ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్, 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి హామీలను రెండేళ్లు గడిచినా నెరవేర్చలేదని జగన్ విమర్శించారు. వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేసి వారిని రోడ్డున పడేశారని, సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి పెంచి వారి మరణాలకు కారణమయ్యారని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వం తప్పులు చేస్తోంది కాబట్టే, ప్రశ్నించే వారికి భయపడుతోందని జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## కేసీఆర్ ఆదేశాల మేరకే ఢిల్లీకి వెళ్లాను కానీ!: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి – చెప్పిన పని కోసమే తాను, వినోద్ కుమార్ తదితరులం వెళ్లామని చెప్పారు. ముఖ్యమంత్రి పెట్టే అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, కాళేశ్వరం కేసులపై ఢిల్లీకి వెళ్లి లాయర్లతో చర్చించినట్లు చెప్పారు. కానీ తన ఢిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని, మీడియా వాళ్లతో అర్థం లేని బ్రేకింగ్‌లు పెట్టించారని ఆరోపించారు. విషయం ఉన్న వారు ఎవరైనా ఇలాంటి పనులు చేయరని, విషయం లేనివారే ఇలా చేస్తారని విమర్శించారు.

### రేపు ఓటుకు నోటు కేసు విచారణ

రేపు ఓటుకు నోటు కేసు కూడా సుప్రీంకోర్టులో విచారణకు రానుందని, ఆ కేసు గురించి న్యాయవాదులతో చర్చించామని అన్నారు. ఈ కేసులో నాటి ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం తరఫున అనామక లాయర్‌ను పెట్టారని విమర్శించారు. నిందితుల తరఫున మాత్రం ప్రముఖ లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారని చెప్పారు. రేపటి విచారణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముద్దాయిగా ఉన్నారని గుర్తు చేశారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాత్రి రాహుల్ గాంధీతో, ఉదయం బీజేపీ వారితో తిరిగారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిన్న బయటకు వచ్చినందనే రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేశారని అన్నారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సిన సొమ్మును పంట చేతికి వచ్చాక ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి, తమ పార్టీ అధినేత కేసీఆర్ స్థాయి ఏమిటో తెలంగాణ ప్రజలకు నిన్నటి బహిరంగ సభలతో అర్థమైందని అన్నారు. కేసీఆర్ జగిత్యాల సభ ప్రసంగాన్ని 36 లక్షలమంది చూస్తే, రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కేవలం 4 లక్షలమంది మాత్రమే చూశారని అన్నారు. రేవంత్ రెడ్డి తెలిసి చేశారో లేక తెలియక చేశారో కానీ కేసీఆర్ సభ సమయంలోనే రేవంత్ రెడ్డి తన సభను ఏర్పాటు చేసుకోవడంతో ఎవరి రేటింగ్ ఏమిటో తెలిసిందని అన్నారు.

## ఇరాన్‌కు చైనా సాయం..



మొదటిపేజీ తరువాయి – సామగ్రి ఉందని రిపబ్లికన్ పార్టీ నేత, భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సంచలన ఆరోపణలు చేశారు. "ఈ వారాంతంలో హర్మూజ్ జలసంధిలో అమెరికా పట్టుకున్న నౌక, చైనా నుంచి ఇరాన్‌కు వెళ్తోంది. ఇందులో క్షిపణుల కోసం రసాయన సామగ్రి ఉంది. ఆగమని పదేపదే హెచ్చరించినా అది ఆగలేదు" అని నిక్కీ హేలీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇరాన్ పాలనకు చైనా మద్దతిస్తోందన్న వాస్తవాన్ని ఇకపై విస్మరించలేమని ఆమె వ్యాఖ్యానించారు. అమెరికా దళాలు 'టౌస్కా' అనే ఇరాన్ జెండా ఉన్న కంటైనర్ షిప్‌ను గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఇరాన్‌కు చెందిన చాబహార్ పోర్ట్ సమీపంలో అదుపులోకి తీసుకున్నాయి. ఈ నౌక ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ షిప్పింగ్ లైన్స్ (ఐఆర్ఐఎస్ఎల్) సమూహానికి చెందింది. అమెరికా చర్యను 'సాయుధ దోపిడీ'గా ఇరాన్ అభివర్ణించింది. దిగ్బంధనాన్ని ఎత్తివేసే వరకు చర్చలకు హాజరుకాబోమని స్పష్టం చేసింది. మరోవైపు రాయిటర్స్ వార్తా సంస్థ ప్రకారం ఈ నౌకలో సైనిక, పౌర అవసరాలకు వాడే ద్వంద్వ వినియోగ వస్తువులు ఉండవచ్చని అమెరికా భద్రతా వర్గాలు ప్రాథమికంగా అంచనా వేస్తున్నాయి. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి సహాయం చేస్తోందన్న ఆరోపణలతో అమెరికా ఇప్పటికే 2019లో ఐఆర్ఐఎస్ఎల్ సంస్థపై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

# ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం

మొదటిపేజీ తరువాయి – మంగళవారం నాడు చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎంకే, కాంగ్రెస్ పార్టీల వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల వల్ల రాష్ట్రం ఎలా నష్టపోతుందో వివరించారు.

### రాహుల్, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?

మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల విషయంలో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేశాయని చంద్రబాబు ఆరోపించారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రాన్ని ఓడించామని డీఎంకే, కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి పార్టీలు భావిస్తున్నాయి. కానీ వాస్తవానికి వారు ఈ దేశ మహిళలను, దక్షిణాది రాష్ట్రాలను ఓడించారు. జనాభాతో సంబంధం లేకుండా ప్రస్తుతం ఉన్న సీట్లకు అదనంగా 50 శాతం పెంచాలనేది కేంద్రం ప్రతిపాదన. ఆ పెరిగిన సీట్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయి. దీనివల్ల దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదు. ఈ ఫార్ములా కంటే మెరుగైనది మరొకటి ఉంటుందా? అయినా, కేవలం రాజకీయ కారణాలతో ఈ రెండు బిల్లులను అడ్డుకున్నారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?" అని చంద్రబాబు ప్రశ్నించారు. "సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేను దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఎందుకు ఆలోచిస్తాను? నేను దక్షిణాది వైపే మాట్లాడుతున్నాను. 2001లో వాజ్‌పేయి హయాంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రతిపాదన వస్తే, అది దక్షిణాదికి నష్టమని చెప్పి నేనే ఆపించాను. ఈ విషయాన్ని ఇండియా కూటమి పార్టీలు గుర్తుంచుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.

### తమిళనాడుకు గత వైభవమేదీ?

ఒకప్పుడు దక్షిణ భారతదేశానికే కేంద్రంగా ఉన్న చెన్నై, ఇప్పుడు హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలతో పోటీ పడలేకపోతోందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "తమిళనాడులో అభివృద్ధి ఆగిపోయింది. శాంతిభద్రతలు క్షీణించాయి. మహిళలపై నేరాలు, కస్టోడియల్ మరణాలు, డ్రగ్స్ వాడకం పెరిగిపోయాయి. గతంలో తమిళనాడుకు గొప్ప చరిత్ర ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి ఉందా? జరిగిన కొద్దిపాటి అభివృద్ధి కూడా కేంద్ర నిధుల వల్లే. చెన్నై రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, చెన్నై-బెంగళూరు-అమరావతి హైస్పీడ్ రైలు కారిడార్ వంటివి కేంద్రం చొరవే. డీఎంకే లాంటి పార్టీల వల్ల రాష్ట్రం వెనుకబడుతోంది" అని విమర్శించారు.

### ఇప్పుడు ఏపీని చూడండి

కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఎలా అభివృద్ధి పథంలో పయనిస్తోందో చంద్రబాబు వివరించారు. "దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి. డబ్బులు లేకున్నా, ల్యాండ్ పూలింగ్ వంటి వినూత్న పద్ధతిలో రాజధాని నిర్మిస్తున్నాం. ఇదంతా కేంద్రం సహకారంతోనే సాధ్యమైంది. తమిళనాడులోనూ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే బుల్లెట్ స్పీడ్‌తో అభివృద్ధి జరుగుతుంది" అని ఆయన భరోసా ఇచ్చారు.

### భాషా రాజకీయాలు వద్దు

ప్రధాని మోదీపై వ్యతిరేకతతో భాషాపరమైన బేధాలు సృష్టించడం సరికాదని చంద్రబాబు హితవు పలికారు. "మాతృభాషను గౌరవించాలి, కానీ ఇతర భాషలపై ద్వేషం వద్దు. హిందీని కేంద్రం జాతీయ భాషగా ప్రకటించలేదు. ప్రధాని మోదీ సైతం మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని చెబుతున్నారు. భాష పేరుతో అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు" అని అన్నారు. నదుల అనుసంధానం ద్వారా తమిళనాడు నీటి కష్టాలు తీరతాయని, అది ఎన్డీఏతోనే సాధ్యమని తెలిపారు. తిరువళ్లువార్ నుంచి అబ్దుల్ కలాం వరకు ఎందరో మహనీయులు పుట్టిన ఈ గడ్డపై ప్రజలు పురోగామి ఆలోచనలతో ఎన్డీఏకు మద్దతివ్వాలని కోరారు.

# 'న్యాయం జరిగింది, భారత్ మర్చిపోదు'

మొదటిపేజీ తరువాయి – ట్వీట్ చేసింది. మానవత్వపు హద్దులు దాటినప్పుడు, ప్రతిస్పందన నిర్ణయాత్మకంగా ఉంటుందని హెచ్చరించింది. న్యాయం జరిగిందని, భారతదేశం ఐక్యంగా నిలుస్తుందని భారత సైన్యం స్పష్టం చేసింది. కొన్ని సరిహద్దులను అస్సలు దాటకూడదు, భారతదేశం మర్చిపోదు అని రాసి ఉన్న ఒక గ్రాఫిక్స్‌ను ఈ ట్వీట్‌కు భారత ఆర్మీ జతపర్చింది. 2025 ఏప్రిల్ 22న పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పహల్గాంలోని టూరిస్టులు లక్ష్యంగా జరిపిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. టూరిస్టులను చంపే ముందు వారి మతం గురించీ ఉగ్రవాదులు ప్రశ్నలు అడిగినట్లు వెల్లడైంది. ఇందుకు ప్రతీకారంగా 2025 మే 7 నుంచి 10 వరకు ఆపరేషన్ సిందూర్‌ను భారత్ నిర్వహించింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంతో పాటు వందలాది ఉగ్రవాదులను కడతేర్చింది.

### వేదనలోనే బాధిత కుటుంబాలు

పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలు నేటికీ ఆ షాక్ నుంచి బయటికి రాలేకపోయాయి. ఉగ్రవాదుల పైశాచిక చేష్టల కారణంగా తమ వాళ్లను కోల్పోయామనే మానసిక వేదన వారిని వెంటాడుతోంది. ఈ వివరాలను ఓ బాధిత కుటుంబం మాటల్లోనే చూద్దాం. ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్నారు, ఇవ్వలేదు : ప్రశాంత కుమార్ శతపథి భార్య"నా భర్త పేరు ప్రశాంత కుమార్ శతపథి. ఆయన పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయారు. పాక్ ఉగ్రవాదులు నా భర్తను పొట్టన పెట్టుకున్నారు. మా ఆయన చనిపోయి ఏడాది గడిచింది. కానీ ఈ వ్యవధిలో నాకు నా భర్త గుర్తుకు రాని రోజంటూ లేదు. మా ఆయన ఇంట్లో ఉంటే జీవితమే వేరేలా ఉండేది. అప్పట్లో నేనొక తాత్కాలిక ఉద్యోగం చేసేదాణ్ని. కానీ ఇప్పుడది నాకు తప్పనిసరిగా మారింది. ఎందుకంటే కుటుంబ భారం మొత్తం నేనే మోయాల్సి ఉంది. పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర సర్కారు గతంలో హామీ ఇచ్చింది. ఆ హామీని నిలుపుకోవాలి. నా పిల్లల చదువు ఖర్చులను భరిస్తామని, ఆర్థికసాయం అందిస్తామని అప్పట్లో మాట ఇచ్చారు. ఆర్థికసాయమైతే అందింది. కానీ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలేదు. కొన్ని రాష్ట్రాల్లో పహల్గాం మృతుల కుటుంబీలకు విద్యార్హతల ప్రాతిపదికన ఇప్పటికే ఉద్యోగాలిచ్చారు. నాకిచ్చిన హామీలను వీలైనంత త్వరగా ప్రభుత్వం నెరవేర్చాలి" అని పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన ప్రశాంత కుమార్ శతపథి భార్య తెలిపారు.

### ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తడాఖా

గతేడాది పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌పై భారత్ చాలా రకాలుగా చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో ఆ దేశంతో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఆపేసింది. గతంలో పాక్‌తో కుదిరిన సింధూ నదీజలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. భారత్‌పై ఏ రకమైన ఉగ్రదాడి జరిగినా ఉపేక్షించేది లేదని అప్పట్లో ప్రధాని మోదీ పాక్‌ను తీవ్రంగా హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మే 7న తెల్లవారుజామున పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీఓకే)లలోని ఉగ్రవాద స్థావరాలపై భారత త్రివిధ దళాలు మెరుపు దాడులు చేశాయి. లష్కరే తయ్యాబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు చెందిన స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికిపైగా పాక్ ఉగ్రవాదులు హతమయ్యారు. దీంతో బార్డర్‌లో కాల్పులను పాక్ తీవ్రతరం చేసింది. డ్రోన్లతో భారత సరిహద్దు ప్రాంతాలపై దాడులు చేసేందుకు యత్నించింది. వీటిని భారత గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థంగా ఎదుర్కొన్నాయి. భారత మిస్సైల్, డ్రోన్, వైమానిక దాడుల్లో పాక్‌లోని సైనిక, వైమానిక స్థావరాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ దుస్థితిలో మే 10న కాల్పుల విరమణకు తాము సిద్ధమని భారత్‌ను పాక్ వేడుకుంది. అందుకు వెంటనే భారత్ అంగీకారం తెలిపింది.

### ఆపరేషన్ మహాదేవ్ : ఉగ్రవాదులు హతం

ఇక పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదుల ఏరివేత కోసం భారత సైన్యం 2025 జులై 28న ఆపరేషన్ మహాదేవ్‌ను నిర్వహించింది. ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు లష్కరే తయ్యాబా ఉగ్రవాదులను ఈ ఆపరేషన్‌లో భారత భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.

# డీల్ కుదరకుంటే బాంబులు వేస్తామన్న ట్రంప్

మొదటిపేజీ తరువాయి – ఎవరూ పాకిస్థాన్ చేరుకోలేదని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ పేర్కొంది. కాగా, పాకిస్థాన్? నేతృత్వంలోని మధ్యవర్తులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ ఖలీబాఫ్ తమ బృందాలతో కలిసి బుధవారం తెల్లవారు జామునే ఇస్లామాబాద్ చేరుకుంటారని సదరు అధికారులు తెలిపారు. అయితే మీడియాతో మాట్లాడే అధికారం లేకపోవడంతో, ఆ అధికారులు తమ పేర్లను వెల్లడించలేదు. వాస్తవానికి ఏప్రిల్? 8న ప్రారంభమైన కాల్పుల విరమణ ఒప్పందం ఈ బుధవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజా చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

### బాంబులు వేస్తాం!

ఏదిఏమైనప్పటికీ శాంతి చర్చల విషయంలో ఇరుదేశాలు తమ పంతాన్ని వీడడం లేదు. ఒకవేళ నిర్ణీత గడువులోగా ఒప్పందం కుదరకపోతే బాంబు దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే? హెచ్చరించారు. "నిజానికి నేను బాంబు దాడులో జరుగుతాయని ఆశిస్తున్నాను. ఇలాంటి కఠినమైన ధోరణితోనే చర్చలకు వెళ్లడం సరైనదని నేను భావిస్తున్నాను. మేమంతా సిద్ధంగా ఉన్నాం. మా సైన్యం దాడులు చేయడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తోంది" అని ట్రంప్ అన్నారు. ఒకవేళ తదుపరి రౌండ్ చర్చల్లో పురోగతి కనిపిస్తే కాల్పుల విరమణ గడువును పొడిగిస్తారా అని విలేకరులు అడగగా, "నాకు అది ఇష్టం లేదు. మన దగ్గర అంత సమయం కూడా లేదు. ఇరాన్?కు ఒక అవకాశం ఉంది. వారు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి" అని ట్రంప్ తేల్చిచెప్పారు. అయితే ట్రంప్ బెదిరింపులకు కౌంటర్?గా, తమ వద్ద ఇంకా బయటపెట్టని కొత్త ఎత్తుగడలు ఎన్నో ఉన్నాయని ఇరాన్ పేర్కొనడం గమనార్హం.

### ఇరాన్ కు ప్రాతినిధ్యం వహించేది ఎవరో

ఇరాన్ తో చర్చలకు అమెరికా తరఫున జేడీ వాన్స్ ప్రాతినిధ్యం వహిస్తారని ఇప్పటికే వైట్ హౌస్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం ఇప్పటి వరకు తమ ప్రతినిధి ఎ వరో స్పష్టం చేయలేదు.

### హర్మూజ్ జలసంధి సంగతేంటి

పశ్చిమాసియా ఉద్రిక్తల సమయంలో హర్మూజ్ జలసంధిపై ఇరాన్ పట్టు సాధించింది. అందుకే ఇరాన్ హర్మూజ్ పై పట్టును సడలించేలా ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఇరాన్ ఓడరేవులను దిగ్బంధించింది. ప్రపంచంలోని 20 శాతం ముడి చమురు, సహజ వాయువు ఈ జలసంధి ద్వారానే రవాణా అవుతుంది. కానీ దీనిపై ఇప్పుడు ఇరాన్? నియంత్రణ ఉండడంతో వారి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వాస్తవానికి యుద్ధానికి ముందు ఈ జలసంధి అంతర్జాతీయ షిప్పింగ్?కు పూర్తిగా అందుబాటులో ఉండేది. మళ్లీ అదే పరిస్థితి రావాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు.

### మొదటి రౌండ్ చర్చలు విఫలమైంది అందుకే!

యూఎస్ -ఇరాన్ మొదటి రౌండ్ శాంతి చర్చలు విఫలం కావడానికి ప్రధాన కారణం- ఇరాన్ అణు కార్యక్రమం, ప్రాంతీయ ప్రాక్సీ గ్రూపులు, హర్మూజ్ జలసంధి అంశాలపై ఏకాభిప్రాయం రాకపోవడమే. అమెరికా తమపై బెదిరింపులకు దిగడాన్ని సహించమని, బెదిరింపుల నీడలో తాము చర్చలకు అంగీకరించమని ఖలీబాఫ్ ఇంతకు ముందే స్పష్టం చేశారు.

### పాక్ ఆశాభావం

మరోవైపు అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చల కోసం టెహ్రాన్ తన ప్రతినిధుల బృందాన్ని పంపుతుందని పాకిస్థాన్ అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఇస్లామాబాద్ లో భద్రతను కట్టుదిట్టం చేశారు. వేల సంఖ్యలో సిబ్బందిని మోహరించి, విమానాశ్రయ మార్గాల్లో గస్తీని పెంచారు. ఏప్రిల్ 11, 12 తేదీల్లో జరిగిన మొదటి రౌండ్ సమావేశాల కంటే, ఈసారి భద్రతా ఏర్పాట్లు మరింత కఠినంగా ఏర్పాటు చేశారు. ఒక వేళ చర్చలు సఫలమైతే, యూఎస్ -ఇరాన్ అగ్రనేతలు ఒప్పందంపై సంతకాలు చేయడానికి ఇస్లామాబాద్ వచ్చే అవకాశం ఉందని భద్రతా విశ్లేషకుడు సయ్యద్ మొహమ్మద్? అలీ అభిప్రాయపడ్డారు.

# రేవంత్‌కు కడుపు మంట.!.

మొదటిపేజీ తరువాయి – రేవంత్ అసత్య లీక్ లు ఇస్తునే ఉంటాడని ఎద్దేవా చేశారు. రేవంత్‌కు కడుపు మంట.!. ఢిల్లీ పర్యటనపై హరీష్ రావు కీలక వ్యాఖ్యలు. తెలంగాణ రాజకీయాలు కాకరేపుతున్నాయి. నేతలు ఒకరిపైమరొకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. ఎక్కడ చాన్స్ దొరికిన కూడా అస్సలు వెనక్కు తగ్గడంలేదు.తమ పదునైన వాగ్బాణాలతో ఆరోపణల అస్త్రాలను సంధించుకుంటున్నారు. ఈ క్రమంలో జగిత్యాలలో నిన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ జరిగింది. ముఖ్యంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ కు రాజీనామా చేసి బీఆర్ఎస్ కండువ కప్పుకున్నారు. ఈ క్రమంలో హరీష్ రావు ఢిల్లీకి వెళ్లడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఒకవైపు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరడం హరీష్ రావుకు ఇష్టంలేదని ప్రచారం జరిగింది. బీజేపీతో కలిసి హరీష్ రావు కాషాయం కండువ కప్పుకుంటారని ప్రచారం జరిగింది. దీనిపై తాజాగా.. హరీష్ రావు క్లారిటీ ఇచ్చారు. తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు తాను ఢిల్లీకి వెళ్లానని ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. వినోద్ కుమార్ తదితరులం ఢిల్లీకి వెళ్లి అక్కడి లాయర్లతో భేటి అయినట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పెట్టే అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, కాళేశ్వరం కేసులపై ఢిల్లీకి వెళ్లి లాయర్లతో చర్చించినట్లు చెప్పారు. కానీ తన పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని, మీడియా వాళ్లతో అర్థం లేని బ్రేకింగ్‌లు పెట్టించారని ఫైర్ అయ్యారు. విషయం ఉన్న వారు ఎవరైనా ఇలాంటి పనులు చేయరని, విషయం లేనివారే ఇలా చేస్తారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా రేపు ఓటుకు నోటు కేసు కూడా సుప్రీంకోర్టులో విచారణకు రానుందని, ఆ కేసు గురించి లాయర్లతో చర్చించామని అన్నారు. ఈ కేసులో నాటి ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనామక లాయర్‌ను పెట్టారని విమర్శించారు. నిందితుల తరపున మాత్రం ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారని చెప్పారు. రేపటి విచారణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముద్దాయిగా ఉన్నారని, గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాత్రి రాహుల్ గాంధీతో, ఉదయం బీజేపీ నేతలతో, మంత్రులతో తిరుగుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిన్న బయటకు వచ్చినందనే రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేశారని విమర్శించారు. తెలంగాణలో యూత్ సచ్చిపోయిన్రా..?.. జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరికపై కవిత సంచలన వ్యాఖ్యలు.. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సిన సొమ్మును పంట చేతికి వచ్చాక ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి సభలను చూస్తే సీఎంకు, కేసీఆర్ కు ఉన్న ప్రజాబలం ఏంటో తెలిసి పోయిందన్నారు. ముఖ్యంగా రాబోయేది మరల బీఆర్ఎస్ ప్రభుత్వమే అని హరీష్ రావు జోస్యం చెప్పారు.

# కేరళలో ఘోర విషాదం...

మొదటిపేజీ తరువాయి – జరిగిన భారీ పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భారతదేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన ఆలయ ఉత్సవాల్లో ఒకటైన త్రిస్సూర్ పూరం కోసం బాణసంచా సిద్ధం చేస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పేలుడు ధాటికి భారీగా మంటలు ఎగసిపడి, ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకోవడంతో కార్మికులు, స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రతి ఏటా మలయాళ నెల 'మేడం'లో పూరం నక్షత్రం రోజున త్రిస్సూర్‌లోని వడక్కునాథన్ ఆలయంలో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఆసియాలోనే అతిపెద్ద పండుగల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ వేడుకకు పది లక్షలకు పైగా భక్తులు హాజరవుతారు. ఈ ఉత్సవాల్లో బాణసంచా ప్రదర్శన చాలా ప్రత్యేకం. దీనికోసం సిద్ధం చేస్తున్న షెడ్‌లోనే ప్రమాదం సంభవించింది. ఈ ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి నిపుణులైన వైద్యులను రప్పిస్తామని ఆయన అన్నారు. పోలీస్, ఫైర్, ఆరోగ్య, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల సమన్వయంతో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం త్రిస్సూర్ మెడికల్ కాలేజీలో 13 మంది చికిత్స పొందుతున్నారని, వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. బాణసంచా నిల్వ, నిర్వహణలో భద్రతా లోపాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ విషాద ఘటనతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈ ఉత్సవాలపై విషాద ఛాయలు అలుముకున్నాయి.

## వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు




**యాదగిరిగుట్ట ఏప్రిల్ 21.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రథమ మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోనీ మొక్కలు చెల్లించుకన్నారు. వీరితో పాటు యాదగిరిగుట్ట సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి శ్రీరాములు గౌడ్ సతిసమేతంగా శ్రీ స్వామివారిని దర్శించుకన్నారు.

## ఏపీలో ఆపిల్ తో పోటీ పడుతున్న నిమ్మ ధరలు కేజీ నిమ్మ రూ.200



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** ఏపీ రాష్ట్రంలో ఎండలకు మించి నిమ్మ ధరలు మండిపోతున్నాయి. యాపిల్స్ రేట్లతో పోటీ పడుతున్నాయి. నెల్లూరు (ఐ) గూడూరు మార్కెట్లో ఇవాళ 50 కేజీల బస్తా ఏకంగా రూ.10వేలు పలికింది. గతవారం కేజీ రూ.130-150 ఉండగా ఇప్పుడు రూ.200కు చేరింది. దిగుబడి భారీగా తగ్గిపోవడం, ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం కోసం ప్రజలు ఎక్కువగా నిమ్మ రసంపై ఆధారపడటంతో డిమాండ్ పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు.

## పారిశుద్ధ్య పనులు చేసిన సర్పంచ్ భర్త




**ఆలేరు ఏప్రిల్ 21.(అఖండభూమి న్యూస్):** పారిశుధ్య కార్మికుడి ఆరోగ్య కారణాలతో ఇబ్బంది పడుతూ విధులకు హాజరు కాకపోవడంతో పేరుకుపోయిన పారిశుధ్య పనులను మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామ సర్పంచ్ సిరిమర్తి రేణుక భర్త నర్సయ్య స్వయంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కర్రి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోటిపల్లి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి నియోజకవర్గం లోని ఆయా మండలాల గ్రామాల ప్రజలకు మంగళవారం కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి మంగళవారం చెప్పులను పంపిణీ చేశారు. కామారెడ్డి నియోజకవర్గం లోని కామారెడ్డి, దోమకొండ, బిబిపేట్, బిక్కనూర్, రాజంపేట , మాచారెడ్డి, పాల్వంచ మండలాల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసిల్దార్లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి




**ఆలేరు ఏప్రిల్ 21.(అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన ఏప్రిల్ 21 డిమాండ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో హమాలీ కార్మికులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేసే నూతన కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 8 గంటల పని దినాలను యధావిధిగా కొనసాగించాలని అన్నారు. కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ విధానాలను నిలిపివేసి, శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వానికి సూచించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని నోయిడా ఇతర ప్రాంతాలలో కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 30 వేల రూపాయలు నిర్ణయించి, పని ప్రదేశాలలో ప్రమాదాలను అరికట్టాలని కోరారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని అన్నారు. లేకుంటే దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, కార్యదర్శి గడ్డం నాగరాజు, నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా సీనియర్ సిటిజన్లకు అవకాశం కల్పించాలని

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ డిమాండ్....

**ఆలేరు ఏప్రిల్ 21. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ కోఆప్షన్స్ సభ్యుల నియామకంలో సీనియర్ సిటిజన్స్ కు అవకాశం కల్పించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం, ప్రధాన కార్యదర్శి దర్గాని నరసింహారావు, కోశాధికారి కొంగరి రవీందర్ లు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నాడు వారు అఖండభూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించిన కౌన్సిలర్లు, నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను ముగించుకొని, కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలో సీనియర్ సిటిజన్లకు అవకాశం కల్పించడం వలన పట్టణాల అభివృద్ధి కోసం తగిన సూచనలు, సలహాలు ఇస్తారని చెప్పారు.

## ఐవిఎఫ్ కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు అభినందనీయం

రక్తదాతలకు హెల్మెట్ లను అందజేసిన జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి నాగరాణి..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 20 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు కామారెడ్డి సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి నాగరాణి హెల్మెట్ల ను,ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ. రక్తదాతలు ప్రాణదాత లేని, మహనీయుల జయంతుల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని,సామాజిక సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.హెల్మెట్ ను ధరించి వాహనాలను నడపాలని, నిబంధనలను పాటించాలని సూచించారు.కార్యక్రమాన్ని నిర్వహించిన ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్స వెంకటేష్, ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్,ప్రధాన కార్యదర్శి ఎర్రం విజయ్ కుమార్,యువజన విభాగం అధ్యక్షులు ఎర్రం ఈశ్వర్, కొమిరిశెట్టి గంగ రాజం,అర్వపల్లి రమేష్, కూర దిగంబర్, తాటిపాముల సుధాకర్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బెల్లంపల్లి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి సమావేశం

రాష్ట్ర సమితికి ఎన్నికైన జిల్లా నాయకత్వానికి సన్మాన కార్యక్రమం

33% మహిళా రిజర్వేషన్ బిల్లులో సామాజిక న్యాయం అమలు చేయాలి --

దళిత క్రైస్తవుల తీర్పును పునర్ సమీక్షించాలి:

డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోశన్న






**బెల్లంపల్లి ఏప్రిల్ 21(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఈదేశంలో మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు తీసుకొచ్చిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లు సామాజిక న్యాయ సూత్రాలను పూర్తిగా ప్రతిబింబించేలా ఉండాల్సిన అవసరం ఉందని అదేవిధంగా మహిళా రిజర్వేషన్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ మహిళలకు ప్రత్యేకంగా వాటా కేటాయిస్తూ సామాజిక న్యాయం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ బిల్లు తన అసలు లక్ష్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.అలాగే దేశంలో దళిత క్రైస్తవులపై జరుగుతున్న అన్యాయం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మతం మారిన కారణంగా దళితుల హక్కులను నిరాకరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.దళిత క్రైస్తవుల రిజర్వేషన్‌కు సంబంధించిన న్యాయ,విధాన పరమైన అడ్డంకులను తొలగించి, సంబంధిత తీర్పులను పునర్ సమీక్షించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే, డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఈ నెల 16,17 తేదీలలో వరంగల్ లో జరిగిన 2వ రాష్ట్ర మహాసభల్లో ఎన్నికైన దేవి పోచన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర సమితి సభ్యులుగా మామిడి గోపి,బొల్లం తిలక్, అంబేద్కర్ లను బెల్లంపల్లి పట్టణ సిపిఐ ప్రజాసంఘాల నాయకులు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆడెపు రాజమౌళి సిపిఐ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి,సిపిఐ సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, సిపిఐ మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,నాయకులు గుండా మాణిక్యం,రత్నం రాజన్న,బొంకూరి రామచందర్ తదితరులు పాల్గొన్నారు...

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని లింగంపేట నూకాలమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు




**గొలుగొండ ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ అనారోగ్యం కారణంగా శస్త్ర చికిత్స జరిగిన నేపథ్యంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో జనసైనికులు గొలుగొండ మండలం లింగంపేట నూకాలమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తూ ఉండే పవన్ కళ్యాణ్ నేడు అనారోగ్యం కారణంగా ఇబ్బంది పడటం పట్ల తెలుగు రాష్ట్రాల ప్రజలే గాక, యావత్తు దేశమంతటా అభిమానులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాలని ఇక్కడే కాకుండా అన్ని ప్రాంతాల్లో కూడా ఎంతోమంది ప్రార్థనలు చేస్తున్నారని, వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పవన్ కళ్యాణికి జరిగిన శస్త్ర చికిత్స విజయవంతమైందని, అభిమానులు ఎవరూ ఆందోళనకు గురికావద్దని తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షకుడైన పవన్ కళ్యాణ్ ను ఆ ధర్మమే రక్షిస్తుందని సూర్యచంద్ర ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల జనసేన అధ్యక్షులు గండెం దొరబాబు, చోద్యం పిఎసిఎస్ డైరెక్టర్, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు దేవి,సీనియర్ నాయకులు రేగుబల్ల సాంబమూర్తి, గొలుగొండ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, గొలుగొండ యూత్ అధ్యక్షులు వాసం వెంకటేష్ మరిసా స్వామి నాయుడు, ఎలిశెట్టి సాయి కుమార్, పరవాడ ప్రసాద్.తదితరులు పాల్గొన్నారు.

# విమర్శలు రాజకీయాల్లో సహజం, కానీ మహిళలను అవమానించడం మాత్రం అసహ్యం



**మాచవరం ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పట్ల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు,గురజాల నియోజకవర్గ సమన్వయకర్త యలమందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మహిళా నాయకురాలిని దాసి గా పోల్చడం అత్యంత అవమానకరం అని ప్రజాస్వామ్యంలో మహిళలను గౌరవించడం ప్రతి నాయకుడి బాధ్యత అన్నారు.ఒక జాతీయ పార్టీ అయిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిని తక్కువ చేసి మాట్లాడటం రాజకీయ సంస్కృతికి విరుద్ధం అని మండిపడ్డారు. కేవలం ఇది వ్యక్తిగత దూషణ మాత్రమే, రాజకీయ వాదన కాదు అన్నారు. ఎంతో రాజకీయ చరిత్ర కలిగిన కుటుంబం అనే చెప్పుకుంటున్న కాసు మహేష్ రెడ్డి ఈరోజు ఒక మహిళను అది ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలని దాసి అని పోల్చడం మహిళల పట్ల మీ సంస్కారం ఎలా ఉందో అర్థం అవుతుంది అన్నారు. వైయస్ షర్మిలకు రాజకీయ అవగాహన లేదని మాట్లాడిన కాసు మహేష్ రెడ్డి గతాన్ని ఒకసారి గుర్తు చేసుకోవాలని తెలంగాణలో పార్టీ స్థాపించి ప్రజల సమస్యలపై పోరాడిన నాయకురాలు వైఎస్ షర్మిల అని అన్నారు. ఆమె రాజకీయ ప్రయాణం ప్రజల మధ్యే సాగింది. అవగాహన లేకుండా ఒక రాష్ట్ర పార్టీని నడపడం సాధ్యం కాదని,తెలంగాణ రాజకీయాలపై వ్యాఖ్యలు చేయడం అక్కడి నాయకులను విమర్శించడం లేదా మద్దతు ఇవ్వడం రాజకీయ వ్యూహం. అది వ్యక్తిగతంగా కాళ్లు పట్టుకోవడంగా చూపించడం రాజకీయాలను దిగజార్చే ప్రయత్నం మాత్రమే అని అన్నారు. అక్కడి ముఖ్య నాయకులు అయిన కెసిఆర్ మరియు రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్య హక్కు అని ,మహిళా రిజర్వేషన్ లేదా డిలిమిటేషన్ వంటి అంశాలపై మాట్లాడటం నాయకురాలి బాధ్యత ప్రజల సమస్యలపై ప్రశ్నలు అడగడం, అభిప్రాయం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యంలో సహజం. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విధానాలను విమర్శించడం అంటే ఆయనను కించపరచడం కాదు అది ప్రజాస్వామ్య చర్చలో భాగం మాత్రమే అని అన్నారు. ఆమెను తెలుగుదేశం పార్టీలోకి మారమని సూచించడం ,ఒక నాయకురాలు తన పార్టీ సిద్ధాంతాల కోసం నిలబడితే, ఆమెను ప్రత్యర్థి పార్టీలోకి వెళ్లమని చెప్పడం ప్రజాస్వామ్య విలువలను తగ్గించడమేనని తెలిపారు. మరణించిన మహానేత పేరు తీసుకుని భావోద్వేగాలు రెచ్చగొట్టడం తగదు భారతరత్న స్థాయి ప్రజాదరణ పొందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి పేరు రాజకీయ విమర్శల్లో ఉపయోగించడం సరైన పద్ధతి కాదు. ఆయన వారసత్వం ప్రజలకు సేవ చేయడమే వ్యక్తిగత దూషణలు కాదు అన్నారు.విమర్శలు చేయడం రాజకీయ హక్కు, కానీ మహిళలను అవమానించడం రాజకీయ సంస్కృతి కాదు. వ్యక్తిగత దూషణల కంటే ప్రజల సమస్యలపై చర్చ చేయడమే నిజమైన నాయకత్వం అన్నారు

# ఘనంగా కీ!!శే!! కామ్రేడ్.ఆరేపల్లె శేషగిరిరావు (మాస్టర్) ప్రధమ వర్ధంతి వేడుక...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** విజయవాడలో కీ!!శే!! కామ్రేడ్ ఆరేపల్లి.శేషగిరిరావు (మాస్టర్) ప్రధమ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినవి.ఈ కార్యక్రమానికి సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగత.బంగారరావు,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్.నైనాలశెట్టి.మూర్తి ఈ కరాక్రమానికి అతిథులుగా వచ్చారు.కీర్తిశేషులు స్వర్గీయ కామ్రేడ్ ఆరెపల్లి.శేషగిరి (మాస్టర్)సతీమణి రాష్ట్ర స్టాండింగ్ కమిటీ మెంబర్ ఆర్.నాగమణి మరియు వారి కుమారుడు ఆర్.ఉదయ్ కిరణ్.రాష్ట్ర కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి.పిక్కిలి.వెంకటేశ్వర్లు ఈ వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం రాష్ట్ర కార్యదర్శి బి.బంగారు రావు మాట్లాడుతూ స్వర్గీయ కామ్రేడ్ ఆరేపల్లి.శేషగిరిరావు మాస్టర్ చిన్న వయసు నుండి అభ్యుదయ భావజాలంతో పని చేసేవారని ఆయన ఉపాధ్యాయునిగా ఉండి పార్టీ నిషేధంలో ఉన్నప్పుడు వారి ఇంటిని కూడా సమావేశాలకు ఇచ్చేవారని అన్నారు.అంతేకాకుండా తను ఒక ప్రభుత్వ ఉద్యోగగా ఉన్న ఉద్యోగాన్ని లెక్కచేయకుండా అనగారిన వర్గాల కోసం కమ్యూనిస్టులు చేస్తున్నటువంటి పోరాటాలకు సంఘీ భావంగా ఉంటూ ఆర్థికంగా పార్టీని ఆదుకునే వారని అన్నారు.ఆయనతోపాటు ఆయన సతీమణి ఆయన కుమారుడు పార్టీకి అంకితమై పనిచేస్తున్నారని అన్నారు.ఇది హర్షించదగ్గ.విషయం అన్నారు.నేటి సమాజంలో ఎంతో మంది చదువుకున్న విద్యావంతులు మేధావులు ఉన్న కమ్యూనిస్టు భావజాలం పైపు పనిచేసే వారు తక్కువగా ఉన్నారని ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యావంతులు మేధావులు వారి కుటుంబాలను సమ సమాజం కోసం త్యాగం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఆయన ఆశలను నెరవేద దాకా మేము పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,శ్రేయోభిలాషులు సానుభూతిపరులు వారి,బంధువులు,తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు కొరకు వాటర్ ట్యాంక్ నిర్మాణ ప్రతిపాదనలు ఏఈఆర్డబ్ల్యూఎస్ దేవదత్తు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన త్రాగునీరు సమస్యపై అయ్యన్నపాత్రుడు చొరవతో నాతవరం గ్రామంలో 14 వ వార్డు ఏకే అగ్రహారం గ్రామంలో మరియు నాతవరం 9వ వార్డులో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నందున త్రాగునీరు సమస్య పరిష్కరించాలని నపంతో ఏఈ. ఆర్డబ్ల్యూఎస్ దేవదత్తు త్రాగునీరు ట్యాంకు నిర్మాణ పనులకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ఆమోదం పొందిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాతవరం మండల యువజన విభాగం మాజీ అధ్యక్షులు శెట్టి లో వ ఆర్డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్ రెడ్డి రామకృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దాట్ల



**కాట్రేనికోన ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** పల్లంకుర్రు లో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధానంగా భావిస్తూ కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి ) ప్రకారం ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయడానికి ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా, తమ పంటను నేరుగా ప్రభుత్వానికి విక్రయించుకునే విధంగా ఈ పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఇకపై రైతులు తమ ధాన్యాన్ని సరైన ధరకు, పారదర్శకంగా అమ్ముకునే అవకాశాన్ని ఈ కేంద్రం కల్పిస్తుందని, రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడటానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని తెలిపారు. రైతులు ఎటువంటి సందేహాలు లేకుండా, స్వేచ్ఛగా తమ పంటను ఈ కేంద్రాల ద్వారా విక్రయించవచ్చని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నడింపల్లి సుబ్బరాజు, నాగిడి నాగేశ్వరరావు, ఆకాశం శ్రీనివాస్ ,కంచు స్తంభం కృష్ణ, పి ఎస్ ఎన్ రాజు,కముజు రాంబాబు,బళ్ళ కుమార్, తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

బుధవారం 22-04-2026

# పాతకృష్ణాదేవీపేట నుంచి మునసలి వరకు రహదారి మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలి

వారంలోగా ప్రారంభించకపోతే రోడ్డుపైనే సీపీఐ ఆధ్వర్యంలో వంటా వార్పు తప్పదు.

సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక హెచ్చరిక.



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** పదిహేను గ్రామాల గిరిజనులకు ప్రధాన రహదారి అయి గత కొన్నేళ్లుగా ఈ రోడ్డు శిథిలమై కనీసం నడిచివెళ్లేందుకు వీల్లేని పాతకృష్ణాదేవిపేట - మునసలి రహదారి నీ తక్షణమే వారం రోజుల్లోగా మరమ్మత్తులు చేపట్టాలని లేని పక్షంలో అదే రోడ్డుపైనే బైటాయించి సీపీఐ పార్టీ వంటా వార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు అల్లూరి జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం పరదేశీపాకలు గ్రామంలో సీపీఐ నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ బంగారంపేట, అంతాడ పంచాయితీల పరిధిలో 18 గ్రామాలు ప్రజలు నిత్యం నరకయాతన పడుతున్నారని కొన్నేళ్లుగా ఇవే అవస్థలతో వృద్ధులు, పిల్లలను అత్యవసర సమయాల్లో వైద్య సేవలు పొందాలంటే ఏఒక్క ఆటో, బైక్ నడవక, కనీసం నడిచి వెళ్లాలన్న వెళ్లలేక సంవత్సరాల తరబడి ఈ ఇబ్బందులు పడతామని అంటున్నారు. జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికార్లు తక్షణమే దశాబ్దాల కాలంగా రిపేర్ లేని ఈ పాతకృష్ణాదేవిపేట - మునసలి వరకు రహదారినీ తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా ఈ రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించాక పోతే ఇదే రోడ్డుపై బైటాయించి సీపీఐ పార్టీ వంటా వార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి ఉల్లి సూరిబాబు, ఉమ్మడి విశాఖ రైతు సంఘం నాయకులు మేక సత్యనారాయణ, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరువాడ దేముడు, మాజీ ఎంపీటీసీ పాంగి చిట్టిబాబు, ఉల్లి సత్యనారాయణ అనకాపల్లి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు మేక భాస్కరరావు వెయ్యపు నానాజీ, మాజీ సర్పంచ్ కుడుముల రాజు తదితరులు పాల్గొన్నారు

# కరివేన జలమే జీవం జల సంరక్షణే ధ్యేయం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి











**కరివేన, శ్రీశైలం ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** కరివేన చెరువు పంట కాలువ వద్ద జలధార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా ఉపాధి హామీ కూలీలతో కలిసి పంట కాలువలో పూడికతీత, సాగునీటి కాలువలను శుభ్రం చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, భావితరాలకు నీటి ఎద్దడి లేకుండా చేయాలన్నదే జలధార ధ్యేయం. చెరువుల పునరుద్ధరణతో వర్షపునీటిని వడిసిపట్టి రైతులకు అందిస్తాం.. కాలువలు, చెక్ డ్యామ్ లలో పూడికతీత, మరమ్మత్తులతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలన్నదే నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి లక్ష్యం.

# మహిళల హార్ధిక స్వాలంబనకు మరో ముందడుగు







**ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళల ఆర్థిక స్వాలంబనకు మరో ముందడుగు వేసే లక్ష్యంతో, డ్వాక్రా వివోఏలకు 5 జి స్మార్ట్ ఫోన్లను పీఎం ఏ జేఏవై కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఈ పైకి టెక్నాలజీతో మహిళల శక్తి శక్తివంతం సంక్షేమంతో జీవితాల్లో వెలుగులు నింపిన ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు. పోలవరం నియోజకవర్గంలో మహిళల ఆర్థిక స్వాలంబన గ్రామీణ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. మంగళవారం బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల సహాయకులు(వోఏ) లకు 3 74 ఆధునిక 5జీ స్మార్ట్ఫోన్లను పంపిణీ చేయడంతో పాటు ప్రధాన మంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ యోజన (పీఎంఏజే )లో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముందు ఎమ్మెల్యేకు మహిళలు సంప్రదాయ బద్ధంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు సాధికారత కు డ్వాక్రా సంఘాలు పునాది వంటివని వాడు బలోపేతం ద్వారానే కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అన్నారు. వివో ఏలు గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు శారవేసే కీలక భూమిక పోషిస్తున్నారని వారి పనితీరును మరింత సమర్థవంతంగా చేయడానికి టెక్నాల 5జి స్మార్ట్ ఫోన్ల ద్వారా వివో ఏలు త్వరగా త్వరగా సమాచారం పంచుకోవడంతో పాటు బతకాల అమలు లబ్ధిదారులు ఎంపికలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. మహిళల అభివృద్ధి వాడి ఆర్థిక స్థిరత్వమే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు, అదేవిధంగా వివో ఏలు సంక్షేమ దృష్టి కేవలం రూ.400 ప్రీమియంతో రూ. 5 లక్షల ఆరోగ్య భీమా సదుపాయం కల్పించేలా వ్యక్తిగతంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం వల్ల వివో ఏలు భవిష్యత్తులో ఆర్థిక భద్రతను పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమం చివరలో ఎమ్మెల్యే స్వయంగా స్మార్ట్ ఫోన్ లను చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వం అందిస్తున్న సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిలుగుమిల్లి జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము, అడపా నాగరాజు మెట్ట బుచ్చిరాజు, కుకునూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొలిశెట్టి యుగంధర్ రావు, తోట రవి గుణపర్తి చిన్ని టిడిపి మండల అధ్యక్షులు సుంక పెళ్లి సాయి, గ్రీనరీ అండ్ బ్యూటిషన్ డైరెక్టర్ పాదం కృష్ణ కూటమి నాయకులు కొణతాల ప్రసాదు దుగ్గిరాల శ్రీనివాస్ నాదేపల్లి శ్రీనివాస్ తమన్న సాంబ, ఉండవల్లి కిరణ్, ఏపీడి రాజబాబు, జీలుగుమిల్లి మండల ఎపిఎం పద్మావతి శ్రీనివాస్ ఝాన్సీ జేమ్స్ నరసింహారావు భానుమతి తదితరులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "కాంగ్రెస్‌తో చంద్రబాబుది 'హాట్ లైన్' బంధం

మంత్రి పదవి కోసమే వైయస్. జగన్ పై బుచ్చయ్య చౌదరి నీచ విమర్శలు:

మాజీ ఎంపీ మార్గాని భరత్ ఫైర్

రాజమండ్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎంపీ మార్గాని భరత్

కాంగ్రెస్‌తో చంద్రబాబుది రహస్య బంధం

రేవంత్ రెడ్డితో టీడీపీ నేతల ఫోటోలే మీ లాలూచీకి సాక్ష్యం.

మంత్రి పదవి కోసమే వైయస్ జగన్‌పై బుచ్చయ్య అబద్ధపు విమర్శలు

పరిటాల రవి హత్యపై బుచ్చయ్య మాటలు అత్యంత దుర్మార్గం

మార్గాని భరత్ ఆగ్రహం

కంబాలచెరువు ఫౌంటెన్‌పై వాస్తవాలు తెలుసుకోండి.

రాజమండ్రిలో టీడీపీ ఆధ్వర్యంలో ఇసుక, లిక్కర్ మాఫియాలదే రాజ్యం.

చేతనైతే మేము ఆపిన అభివృద్ధి పనులను పూర్తి చేయండి.

సవాల్ విసిరిన మాజీ ఎంపీ భరత్






**రాజమహేంద్రవరం ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** మహిళా బిల్లు సాక్షిగా తెలుగుదేశం పార్టీ కపట బుద్ధి, కాంగ్రెస్ పార్టీతో చంద్రబాబు నాయుడు నడుపుతున్న రహస్య లాలూచీ రాజకీయాలు దేశ ప్రజల ముందు బట్టబయలయ్యాయని మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు. సోమవారం రాజమండ్రిలోని వైయస్సార్సీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు కాంగ్రెస్‌ను విమర్శిస్తూనే, మరోవైపు ఆ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టీడీపీ నేతలు చెట్టాపట్టాలేసుకుని తిరగడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని మనండిపడ్డారు. టీడీపీ సీనియర్ నేత బుచ్చయ్య చౌదరిపై నిప్పులు చెరుగుతూ.. 80 ఏళ్ల వయసులో కేవలం మంత్రి పదవి దక్కించుకోవాలనే ఆశతో వైయస్. జగన్ పై పచ్చి అబద్ధాలు ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. పరిటాల రవి, వివేకానందరెడ్డి హత్య కేసులపై బుచ్చయ్య చేస్తున్న వ్యాఖ్యలు ఆయన అజ్ఞానానికి, రాజకీయ దిగజారుడుతనానికి అద్దం పడుతున్నాయని ఎద్దేవా చేశారు. రాజమండ్రి అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధమని సవాల్ విసిరిన భరత్.. ఇసుక, లిక్కర్ మాఫియాలకు అడ్డాగా మారిన రాజమండ్రిలో కూటమి నేతల దోపిడీని అడ్డుకోలేని వారు, జగన్ గారిపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే. మహిళా బిల్లు విషయంలో తెలుగుదేశం పార్టీ కపట బుద్ధి దేశవ్యాప్తంగా బయటపడింది. పార్లమెంటులో కాంగ్రెస్ మహిళా బిల్లును వ్యతిరేకిస్తే, అదే రోజు టీడీపీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డితో ఫోటోలు దిగడం వారి లాలూచీకి నిదర్శనం. ఒకవైపు కాంగ్రెస్‌ను విమర్శిస్తూనే, మరోవైపు ఆ పార్టీతో 'హాట్ లైన్' సంబంధాలు నడుపుతూ ప్రజల చెవిలో పూవ్వులు పెట్టాలని చంద్రబాబు చూస్తున్నారు.

**బుచ్చయ్య చౌదరి అసత్యాల పర్వం..**

దఫాలుగా ఎమ్మెల్యేగా ఉన్న బుచ్చయ్య చౌదరి, 80 ఏళ్ల వయసులో కేవలం మంత్రి పదవి కోసం పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు. పరిటాల రవి హత్యలో వైయస్. జగన్ కి సంబంధం ఉందనడం అత్యంత దుర్మార్గం. నాడు పరిటాల రవి హత్య వెనుక జేసీ సోదరులు ఉన్నారని చెప్పిన చంద్రబాబు, వారికే టిక్కెట్లు ఇచ్చి ఎందుకు గెలిపించారో బుచ్చయ్య చౌదరి సమాధానం చెప్పాలి. వేకానందరెడ్డి హత్య కేసులో సుప్రీంకోర్టు క్లియరెన్స్ ఇచ్చినా ఇంకా అబద్ధాలు ప్రచారం చేయడం సిగ్గుచేటు.

**వైయస్ కుటుంబం సంస్కారం..**

వైయస్ రాజారెడ్డి గారి మరణానికి కారణమైన వారిని కూడా వైయస్సార్ క్షమించి ప్రజాసేవకే అంకితమయ్యారు. వైయస్. జగన్ సీఎంగా ఉన్నప్పుడు రామోజీరావు, ఏబీయన్ రాధాకృష్ణ వంటి వారిని వ్యక్తిగతంగా ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదు, వైయస్ కుటుంబానికి కక్షసాధింపు రాజకీయాలు తెలియవు. మరోవైపు వైయస్. జగన్ ని హిందూ వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు తిరుమల లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు విష ప్రచారం చేశారు. లడ్డూలో జంతుకొవ్వు లేదని సిట్ విచారణలో తేలిన తర్వాత కూడా టీడీపీ నేతలు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు.

**రాజమండ్రి అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?**

రాజమండ్రి అభివృద్ధిపై బుచ్చయ్య చౌదరి పచ్చి అబద్దాలు చెబుతున్నారు. కంబాలచెరువు ఫౌంటెన్ పని చేయలేదనడం అబద్ధం, దాని ద్వారా రూ.50 లక్షల ఆదాయం వచ్చిన మాట వాస్తవం కాదా? మోరంపూడి ఫ్లై ఓవర్ మినహా మిగిలిన చోట్ల ఎందుకు ఫ్లైఓవర్లు నిర్మాణం చేపట్టడం లేదు. కనీసం సర్వీస్ రోడ్లు కూడా వేయలేని దౌర్భాగ్య స్థితిలో కూటమి ప్రభుత్వం ఉంది. రాజమండ్రిలో ఇసుక కోసం హద్దులు గీసుకుని మరీ అధికార పార్టీ ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారు. లిక్కర్ మాఫియాకు టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నాయకత్వం వహిస్తున్నారు. బుచ్చయ్య చౌదరి వంటి సీనియర్ నేతలు వ్యక్తిగత రాజకీయ లబ్ధి కోసం దిగజారి మాట్లాడటం రాజమండ్రి ప్రజలను విస్మయానికి గురిచేస్తోందని మార్గాని భరత్ ఆక్షేపించారు. 80 ఏళ్ల వయసులో అబద్ధాలను అస్త్రంగా చేసుకుని మంత్రి పదవి కోసం పాకులాడటం కంటే, రాజమండ్రిలో జరుగుతున్న ఇసుక, లిక్కర్ మాఫియాలను అరికట్టడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. మా ప్రభుత్వ హయాంలో చేపట్టిన మ్యూజికల్ ఫౌంటెన్, ఫ్లై ఓవర్లు వంటి అభివృద్ధి పనులను అనుభవించిన రాజమండ్రి ప్రజలకు వాస్తవాలేంటో తెలుసని స్పష్టం చేశారు. ఇప్పటికైనా వైయస్ జగన్ గారిపై బురదజల్లడం మానుకోవాలని, లేనిపక్షంలో కూటమి నేతల లాలూచీ రాజకీయాన్ని, అభివృద్ధి నిరోధక చర్యలను ప్రజల ముందు ఎండగట్టడం ఖాయమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మార్గాని భరత్ హెచ్చరించారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం....!!




**నందికొట్కూరు ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి,నియోజవర్గ ఇంచార్జ్ డాక్టర్ ధారా.సుధీర్ ఆధ్వర్యంలో నియోజవర్గ పరిశీలికుడు బుడ్డా.శేషారెడ్డి అధ్యక్షతన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడం,కూటమి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలు అవినీతి గురించి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువేయడం,సోషల్ మీడియా వినియోగాన్ని బలోపేతం చేయడం పై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్స్,నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# దేవుని సేవకులు శ్రమ పడాలి సువార్తికుని పని చేయాలి దేశ రాష్ట్ర ప్రభుత్వాల కొరకు ప్రార్థించాలి

- జిల్లా అధ్యక్షులు చాట్ల గంగయ్య







**దోర్నాల ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం నాడు గిద్దలూరు పట్టణంలో ఆనందనిలయం అపార్ట్మెంట్ ప్రక్కన ఉన్న క్రీస్తు సంఘము బిల్డింగ్ నందు మార్కాపురం జిల్లా క్రీస్తు సంఘముల ప్రిచర్స్ చారిటబుల్ సొసైటీ ఆద్వర్యం లో జిల్లా సహవాస కూడిక జరిగినది. ఈ కార్యక్రమనకు ముఖ్య అతిథులు సొసైటీ అద్యక్షులు చాట్ల గంగయ్య పాల్గొని సువార్తికులు శ్రామపడాలి క్రీస్తు వాక్యమును ప్రకటిస్తూ తమకు అప్పజెప్పిన పరిచర్యను కొనసాగించాలి అని బోధించిరి, మరొకరు ఆర్గనైజేషన్ సెక్రటరీ పల్లె బాబు మాట్లాడుతూ దైవ సేవకులు సహోదర ప్రేమ కలిగి ఉండాలని బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుర్రం బాబు, కార్యదర్శి గుర్రం శరత్ బాబు, ఇ సీ మెంబర్స్ పుప్పాల డేవిడ్ ముండ్ల ఏలియా దరిశి షాలెం రాజు మేడిపల్లి గురవయ్య మరియు బూదాల జాన్ బాబు కత్తి బాబురావు కోదమల విక్టర్, పల్లె దేవసహాయం, మంద చిన్న రాజు తదితర జిల్లా క్రీస్తు సంఘ సువార్తికులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# మాదిగ మాలలకు జనాభా దామాషా పద్ధతిలో పదవులు కేటాయించాలి:చిర్రోళ్ల రామాంజనేయులు



**అనంతపురం ( ఏబీ నెట్వర్క్) ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు అనంతపురం నగరానికి విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ ఖ.ా జవహర్ కు స్థానిక రెవెన్యూ భవన్లో ఎస్సీల కోసం ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో స్వాతంత్రం వచ్చినప్పటి నుండి రాజ్యాంగం ఏర్పడినప్పటి నుండి షెడ్యూల్ కులాలు మాదిగ మాలలకు జనాభా దామాషా ప్రకారం ఇప్పటివరకు జడ్పీ చైర్మన్ అయితేనేమి అనంతపురం నగరం మేయర్ అయితే కార్పొరేషన్ స్థానాలైతేనేమి డి లిమిటేషన్ ప్రకారం అమలు కావడం లేదని జనాభా దామాషా ప్రకారం డి లిమిటేషన్ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ అనంతపురం నియోజవర్గం ఎస్సీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి చిర్రోళ్ల రామాంజనేయులు ఎస్సీ కమిషన్ చైర్మన్ విన్నవించడం జరిగింది

# ఆలమూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కి డాక్టర్ చల్లా రూ. 15 వేలు విరాళం



**ఆలమూరు,ఏప్రియల్ 21(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరు ఎర్రకాలనీ-2లో జరగబోయే ఆలమూరు ప్రీమియర్ లీగ్(ఏపిఎల్) క్రికెట్ టోర్నమెంట్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు రూ. 15 వేలు విరాళం ఏపిఎల్ టోర్నమెంట్ నిర్వాహకులైన యంగ్ క్రికెటర్స్ కి డాక్టర్ చల్లా స్వగృహంలో అందజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్లో బాగా రాణించి రాష్ట్రస్థాయిలోను, ఐపీఎల్ టోర్నమెంట్ లోను ఆటలాడే స్థాయికి ఎదగాలని ఆలమూరు యంగ్ క్రికెటర్స్ కి ఆశీస్సులు అందజేసారు,క్రీడాపోటీలు అంటే నాకు ఎంతో ఇష్టమని, వాటి మీద మక్కువతోనే గతంలో కూడా ఇలాంటి ఎన్నో టోర్నమెంట్ కి, కరాటే పోటీలకు విరాళాలు అందజేయడం జరిగినది డాక్టర్ చల్లా అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా నానాజీ, చల్లా సుధీర్ కుమార్,యంగ్ క్రికెటర్స్ టీమ్ లంకే వీరపండు,లంకే ధనరాజు, చల్లా వెంకటేష్, లంకే వెంకన్న, తులసి నాగార్జున, దాసరి అజయ్, బి సాయికృష్ణ, టేకి శివ, వంశీ, లక్ష్మణ్, తులసి జాన్, వై బాలు, చిన్నం కరుణ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# బంగారంపేట లో ఘనంగా సీపీఐ నాయకుడు 9 వ వర్ధంతి వేడుకలు

అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ పాంగి నూకరాజు 9 వ వర్ధంతి వేడుకలు బంగారంపేట లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా సీపీఐ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ ఉమ్మడి విశాఖ జిల్లా రైతు సంఘం నాయకులు మేక సత్యనారాయణ , మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు తదితరుల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ నూకరాజు వర్ధంతి వేడుకలు ఘనంగా జరిపారు. పార్టీ కోసం గిరిజన గ్రామాల్లో నిరంతరం కృషి చేసిన నూకరాజు సేవలు మరువలేనివని పలువురు అన్నారు. స్వర్గీయ మేక సూరిబాబు అనుచరుడుగా ఉంటూ గిరిజన ప్రాంతంలో అనేకమంది గిరిజనులకు పోడు భూములు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వాటి ఫలితమే నేడు గిరిజనులకు ఎంతో ఆదాయ వనరులు కల్పిస్తున్నాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దేముడు, మాజీ ఎంపీటీసీ పాంగి చిట్టిబాబు, ఉల్లి సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వియ్యపు నానాజీ మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 22-04-2026

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీడీవో రాజేశ్వరరావు



**కాట్రానికోన ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** పల్లంకుర్రు గ్రామ పంచాయతీ విత్తనాల వారి కాలువ గట్టు వద్ద 25 లక్షల వ్యయంతో నిర్మితమవుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీడీఓ బి రాజేశ్వర్ రావు పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు విధిగా పాటించాలని హితవు పలికారు.క్షేత్ర స్థాయి సిబ్బంది నిరంతర పర్యవేక్షణతో ప్రజనీకానికి జవాబుదారితనం వహించాలని ఆదేశించారు.సదరు సందర్శనలో మాజీ జడ్పీటీసీ సభ్యులు ఇసుకపట్ల వెంకటేశ్వర రావు, పంచాయతీ కార్యదర్శి రామారావు మరియు ఇంజనీర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా 5జీ స్మార్ట్ ఫోన్ల పంపిణీ







**నర్సీపట్నం, ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా వి.ఓ.ఏ (యూూా)లకు అందిస్తున్న 5జీ స్మార్ట్ సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం స్థానిక నర్సీపట్నం మండల కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తాండవ రిజర్వాయర్ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యన్నారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ హాజరయ్యారు. వారితో పాటు జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వేచలపు సూర్యచంద్ర, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు అడిగర్ల నానీబాబు, లాలం శ్రీరంగం స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా పొదుపు సంఘాల బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వేగంగా చేరవేయడానికి ఈ ఆధునిక సాంకేతికత ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ స్మార్ట్ ఫోన్ల ద్వారా స్వయం సహాయక సంఘాల లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి వీలుంటుందని, తద్వారా పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి, సంఘాలకు మధ్య సమాచార మార్పిడి వేగవంతం అవుతుందని వివరించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం, గొలుగొండ, నాతవరం, మాకవరపాలెం మండలాలకు చెందిన మొత్తం 169 మంది వి.ఓ.ఏలకు ఆయా మండల నాయకులు చేత 5జీ స్మార్ట్ ఫోన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు మరియు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నూతన ఫోన్లను అందుకున్న వి.ఓ.ఏలు తమ విధి నిర్వహణలో ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆనందం వ్యక్తం చేశారు.

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడిగా నియమితులైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు. శుభాకాంక్షలు తెలియజేసిన గండేపల్లి మండల టిడిపి నేతలు



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ అత్యున్నత విభాగమైన పొలిట్ బ్యూరో సభ్యుడిగా జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూను అధిష్టానం నియమించిన సంగతి విధితమే. మంగళవారం గండేపల్లి మండల టిడిపి నేతలు రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయితేజ తదితరు నేతలు జగంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జ్యోతుల నెహ్రూ ను పూలమాలలతోనూ సాలువా లతోను, పూల బుకేల తోనూ ఘనంగా సత్కరించి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను జ్ఞాపిక గా అందించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఆయన సీనియార్టీ కి దక్కిన గౌరవం అని జగ్గంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ నిత్యం ప్రజా సేవ చేస్తున్న మా ప్రియతమ నాయకుడికి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని,పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఆయన కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా టిడిపి అధిష్టానానికి జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి, జాతీయ టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కంటిపూడి సత్యనారాయణ, గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, పిఎసిఎస్ డైరెక్టర్ కంటిపూడి రామారావు, మరో డైరెక్టర్ గొల్లవిల్లి అన్నవరం,అక్కిన సుదర్శన్ రావు, అక్కిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా ఈనెల 24న ప్రమాణ స్వీకారం చేయనున్న పాలచర్ల నాగేంద్ర చౌదరి

ప్రమాణ స్వీకారానికిజగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులను ఆహ్వానించి

ఆశీస్సులు అందుకున్న నాగేంద్ర చౌదరి దంపతులు





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యులుగా ఈనెల 24న అన్నవరం దేవస్థానంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించినట్లు టిడిపి యువనేత, అన్నవరం బోర్డు సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి తెలియజేశారు. మంగళవారం జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులను కలిసి ఆశీస్సులు తీసుకుని 24వ తేదీన అన్నవరంలో జరిగే ప్రమాణ స్వీకారం మహోత్సవానికి హాజరై ఆశీర్వదించవలసిందిగా ఎమ్మెల్యే దంపతులను కోరిన పాలచర్ల నాగేంద్ర చౌదరి దంపతులు, జగ్గంపేట నియోజకవర్గం లోగల నాలుగు మండలాల ముఖ్య నాయకులను కార్యకర్తలను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరుగుతుందని అందులో భాగంగా ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, తదితరులను మర్యాదపూర్వకంగా కలిసి ప్రమాణస్వీకారం మహోత్సవానికి ఆహ్వానించానని నాగేంద్ర చౌదరి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ ఉదయం 8 గంటలకు రావులమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారిని దర్శించుకుని అక్కడే అల్పాహారం స్వీకరించి కార్లలో ర్యాలీగా అన్నవరం చేరుకుంటామని ఆయన తెలియజేశారు.

## డ్వాక్రా వి. ఓ. ఏ. లకు సెల్ ఫోన్లు పంపిణీ

జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్యచంద్ర......

తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ.......

టిడిపి మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ.....



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డ్వాక్రా వివో ఏ లకు సెల్ ఫోన్ లు పంపిణీ చేస్తామని గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా వివో ఏ లకు సెల్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగింది మంగళవారం నర్సీపట్నం నియోజకవర్గంలో గల నాలుగు మండలాల తో గల డ్వాక్రా వివో ఏ ల తో సమావేశం ఏర్పాటు చేసి సెల్ఫోన్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూపు సభ్యులకు సంబంధించిన సమాచారం ప్రభుత్వానికి తెలియపరిచే విధంగా ఈ మొబైల్ వాడుకోవాలని డ్వాక్రా మహిళలకు సులభతరంగా వేగంగా ప్రభుత్వ పథకాలు అందించడానికి దోహదపడతాదని వారు అన్నారు మండలంలో 46 మంది వివోఏలకు ఈరోజు సెల్ఫోన్లు చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గన్నవరం కోఆపరేటివ్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు అనకాపల్లి జిల్లా మహిళా డ్వాక్రా అధ్యక్షురాలు కోరు బెల్లి మణి ఏపిఎం కనకారావు టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు వెనపసప్పల సత్యవతి వెలుగు సిబ్బంది డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్‌ల విస్తరణకు శ్రీకారం

కొలమూరు గ్రామంలో రాష్ట్రంలో 170వ అన్నా క్యాంటీన్ ప్రారంభం

స్వయంగా అన్నం వడ్డించిన గోరంట్ల, పురంధరేశ్వరి ఇతర ప్రజా ప్రతినిధులు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన







**రాజమహేంద్రవరం ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్ఫూర్తితో రాష్ట్రంలో పేదవారి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్‌లను విస్తృతంగా ప్రారంభిస్తున్నామని రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కొలమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కొంతమూరులో అన్నా క్యాంటీన్‌ను స్థానిక శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ లతో కలిసి ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం, దాహంతో ఉన్న వారికి నీరు అందించడం, అనారోగ్యంతో ఉన్న వారికి వైద్యం చేయడం వంటి సేవలు మహత్తరమైనవని పురాణాలు పేర్కొన్నాయని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదల ఆకలి తీర్చే దిశగా కిలో బియ్యం రూ.2కే అందించే పథకాన్ని ప్రారంభించిన విషయం గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐదు రూపాయలకే భోజనం అందించే అన్నా క్యాంటీన్‌లను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 169 అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు చేయగా, రాజమండ్రి రూరల్‌లో 170వ అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలోనే 175 అన్నా క్యాంటీన్‌లు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. సభాధ్యక్షులుగా వ్యవహరించిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ పేదవాడికి పట్టెడన్నం పెట్టాలనే లక్ష్యంతోనే అన్నా క్యాంటీన్‌లు ప్రారంభించబడినట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. మరిన్ని అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు కోసం ముందుకు వచ్చిన ఈశ్వరుడు, శ్రీనివాస్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో మరో రెండు మూడు అన్నా క్యాంటీన్‌లు నిర్మాణ దశలో ఉన్నాయని, వాటిని కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. తదనంతరం కొలమూరు పంచాయతీ పరిధిలోని కొంతమూరులో జంగాల కాలనీ నుండి కళ్యాణ్ నగర్ వరకు రూ.40 లక్షల విలువైన ప్రధాన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు రుడా గ్రాంట్‌తో శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సీహెచ్ సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మజ్జి పద్మావతి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ వేమన నారాయణ గౌడ్, సొసైటీ అధ్యక్షులు అద్దాల శ్రీను, ఉండవల్లి బంగార్రాజు, గంగిన హనుమంతరావు, నున్న కృష్ణ, కురుకురు కిషోర్, గోక శ్రీను, నాగల శివ, పడాల హతి రామ్, రామారావు, పాలడుగుల శ్రీనివాస్, సయ్యద్ ఉమర్ తదితరులు ఇతర అధికారులు , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీ.సీ నాయకుడు ఆర్.కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా బీ.సీ నేతల...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** బీ.సీ నాయకుడు ఆర్.కృష్ణయ్యను హైదరాబాదులోని తన నివాసంలో జిల్లా బీ.సీ నేతలు చింతకుంట.కురుమూర్తి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.నంద్యాల జిల్లా బీ.సీ నేత చింతకుంట.కురుమూర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేసిన తప్పిదం వల్ల నంద్యాల జిల్లాలో కానీ రాష్ట్రంలో గాని బీ.సీ బాల బాలికలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కావున గతంలో కొన్ని దశాబ్దాలుగా పోరాటం చేసి ఎన్నో సంక్షేమ హాస్టల్లు సాధించాము అన్నారు.హైదరాబాదులోని విద్యానగర్ జాతీయ బీ.సీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ బీ.సీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యని జాతీయ బీ.సీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు చింతకుంట.కురుమూర్తి,జాతీయ బీ.సీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా యువజన విభాగము అధ్యక్షులు సంద్ర బోయిన.లక్ష్మీనారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగ కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్ల పై చర్చించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోబడుగు బలహీన వర్గాల విద్యార్థుల చదువులను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గురుకుల,నవోదయ,మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలకు ఈ సంవత్సరం అప్లై చేసిన ప్రతి విద్యార్థిని విద్యార్థికి కచ్చితంగా హాస్టలు సీట్లతో పాటు చదువు కునేందుకు అవకాశం కల్పించేందుకు ఏపీ బీ.సీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకి అలాగే విద్యాశాఖ మంత్రి యువనేత తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా.లోకేష్ బాబుకి,ఏ.పీ ముఖ్య మంత్రివర్యులు నారా.చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఎటువంటి ఆటంకాలు లేకుండా,నిబంధనలు లేకుండా అప్లై చేసిన ప్రతి పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు సీట్లు కేటాయించి వాళ్ళని విద్యా పరంగా ప్రోత్సహించాలని అలాగే ప్రతి నియోజకవర్గంలో మహాత్మ జ్యోతిరావు పూలే,గురుకుల పాఠశాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అందుకు బడుగు,బలహీన వర్గాల పేద పిల్లలకు న్యాయం చేయాలని వారు ఆయనను కోరారు.అందుకు స్పందించిన రాజ్యసభ సభ్యులు జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య తాను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రంలోఅప్లై చేసిన ప్రతి విద్యార్థిని విద్యార్థికి హాస్టల్ తో కూడిన చదువును అందించేందుకు ఎటువంటి నిబంధనలు లేకుండా వలన విద్యానికేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# అంగరంగ వైభవంగా "మేడా" జన్మదిన వేడుకలు జరిగాయి

"రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్" అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పుట్టినరోజు వేడుక పార్టి సెక్యులర్స్ , శ్రేణులు , అభిమానులు మధ్య ఎంతో ఘనంగా జరిగింది





**రాజమహేంద్రవరం; ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** "మేడా" ను గజ మాలలతో సత్కరిస్తు , దుస్సాలువాలు కప్పి గౌరవ అభిమానాన్ని చాటుకున్నారు . నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటు బాధితులకు ఒక భరోసాగా వారి సమస్యలకు "మేడా" వెన్నుదన్నుగా ఉండటం ప్రజలు అదృష్టంగా భావిస్తారు . సమస్య ఏదైనా న్యాయం పక్షాన మేడా ఉంటాడని , ఒకసారి మేడా శ్రీనివాస్ మాట ఇస్తే బాధితుడు ధైర్యంగాను, నమ్మకం గాను ఉండొచ్చునని , నమ్మకానికి ప్రతిరూపం మేడా శ్రీనివాస్ , ధైర్యానికి చిహ్నం మేడా అని అనేక ప్రాంతాల్లో ప్రజలు నమ్మకంతో ఉంటారని , సమస్య ఎంత పెద్దదైనా మేడా ను చూస్తే బాధితుడికి ఒక మొండి ధైర్యం వస్తుందని అలాంటి నాయకత్వం మేడా సొంతం అని , నమ్మిన సిద్ధాంతం , ఇచ్చిన మాట మేడా కు శ్వాసగా వుంటుందని , మేడా తో స్నేహం ధైర్యానికి , నమ్మకానికి ఒక భరోసా వంటిదని , 40 ఏళ్ల మేడా రాజకీయ ప్రస్థానం లో ఎన్నడు రాజీపడలేదని , ఏలాంటి ఒత్తిడినైనా , వేధింపులు నైనా చిరునవ్వుతో తట్టుకుని ఏదురోడ్డి పోరాడటం మేడా శ్రీనివాస్ నైజం అని, మేడా నాయకత్వంలో పార్టిలో కొనసాగుతున్న సెక్యులర్స్ అందరు సంతృప్తి తోను, ఆత్మ విశ్వాసం తోను, ఆత్మ గౌరవం తోను కొనసాగటం విశిష్ట మైన విశేషం అని, ఒక 20 ఏళ్ల క్రితం ఒక ప్రధాన రాజకీయ పార్టీ నుండి ఒక పదవి తన కాళ్ల ముందుకు వచ్చినా ప్రజల భవిష్యత్ కు ఏ మాత్రం ఉపయోగం లేని మీ పార్టి ఆశయాలు నా లక్ష్యాలకు సరిపడవని తృణప్రాయంగా తోసిపుచ్చారని, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక మహోన్నత శిఖరానికి మేడా చేరుకుంటారని , భారతదేశ చరిత్రలో మేడా శ్రీనివాస్ సుస్థిర స్థానం కైవసం చేసుకుని ఈ దేశ చరిత్రలో ఒక గొప్ప చారిత్రిక చోటు దక్కించు కుంటారని మేడా జన్మదిన వేడుకకు విచ్చేసిన వక్తలు , శ్రేణులు, పార్టి సెక్యులర్స్ మేడా శ్రీనివాస్ వ్యక్తిత్వాన్ని, ఆయన సేవలను కొనియాడారు. అనంతరం మేడా శ్రీనివాస్ చేత అభిమానులు, పార్టి సెక్యులర్స్ బారి కేక్ కట్ చేయించారు . మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ నా అంతిమ జీవితం సమాజ హితం కోసం , బావి తరాల భవిష్యత్ కోసం , మానవ హక్కుల భద్రత, మెరుగైన ప్రభుత్వ పౌర సేవలు అమలు కోసం, అక్రమ కేసులకు తావులేని పటిష్ట మైన చట్ట భద్రత , న్యాయ రక్షణ , మెరుగైన సమ సమానత్వ పాలన, పేదరికం లేని జీవితాలను సాధించటమే నా జీవిత లక్ష్యం అని , నాపై అభిమానంతో వక్తలు , శ్రేణులు, పార్టి సెక్యులర్స్ నా వ్యక్తిత్వం పై ఎన్నెన్నో మంచి మాటలు చెప్పి నాలో మరింత ఉత్సాహన్ని నింపిన అందరికి పేరు పేరునా ధన్యవాదములు తెలియచేస్తున్నాను. రాజమండ్రి నగర పుర ప్రముఖులు సర్వశ్రీ గన్ని కృష్ణ , పట్టపగలు వెంకట్రావు , సాయి మల్టిస్పెషలిటీ ఎమ్. డి. విజయ కుమార్ , మార్గాని నాగేశ్వరావు , బోలిశెట్టి సత్యనారాయణ (బాక్స్ ప్రసాద్) పొలసానపల్లి హనుమంతరావు , కోడూరి శాంతరావు , కడియాల వరబాబు , గంగిన హనుమంతరావు , యాళ్ళ ప్రదీప్ , కడియాల శ్రీనివాస రావు , కోడి ప్రవీణ్ , ఆకుల బంగారుబాబు , మనే దొరబాబు, జవ్వాది మురళి , కారగాని వేణు , లక్కోజీ, నుడగల సుధ , బేతాళ శ్రీను, బేతాళ మురళి , సి టి ఆర్ ఐ బాచి , ఎన్ ఎస్ యు ఐ సందీప్ , లద్దిక మల్లేష్ , దుంగా మంగ, మీరా సురేష్ , ఆకుల రాంబాబు , ఎన్ ఎస్ యు ఐ బబ్లు , పండగల ప్రసాద్ యాదవ్ , కిరణ్ , శివ , శ్యామ్, కరగాని వేణు , కనకాల రవి , మార్గాని సురేష్ , ప్రముఖ న్యాయవాదులు ఇళ్ల శివ ప్రసాద్ , సురేంద్ర సింగ్ , నర్సింగ్ శ్రీనివాసరావు, వీరభద్రరావు , స్వర్ణపాప, డి వి వి ఎస్ మూర్తి, వల్లూరి శ్రీనివాసరావు, సోమాల స్వామీజీ , యండమూరి శ్రీను , అనిశెట్టి లక్ష్మణ రావు, రంది త్రినాద్ , ఆనిశెట్టి ప్రకాష్ లు మేడా శ్రీనివాస్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వున్నారు . మేడా శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకను పురష్కరించుకుని పండగల ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో అమ్మా , నాన్న ఫ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్ లో పలు దాత్రుత్వ సేవలు నిర్వహించారు . అనంతరం స్థానిక కంబాల చెరువు వద్ద ముత్యాల ముత్యాల రాయుడు మిత్ర మండలి , మేడా మహా మిత్ర మండలి ఆధ్వర్యంలో పేదలకు కూరగాయలు, 25 కేజీల బియ్యం బస్తాలు పంపిణీ చేసారు . అనేక ప్రాంతాల్లో రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యులర్స్ ఆధ్వర్యంలో మేడా శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్పిసి సెక్యులర్స్ , అభిమానులు, శ్రేణులు సర్వశ్రీ పెండ్యాల కామరాజు, కాసా రాజు , డి వి రమణమూర్తి , దుద్దే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , సిమ్మా దుర్గారావు , కారుమూరి యుగంధర్ , కారుమూరి శిరీషా , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా తదితరులు పెద్ద సంఖ్య లో పాల్గొనియున్నారు .

# జస్వంత్ నాగసాయి ను తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు

ఎస్ ఐ శివకుమార్ సిబ్బందికి అభినందనలు

తల్లిదండ్రులు కృతజ్ఞతలు

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్) :** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని ఖాజీపాలెం గ్రామానికి చెందిన జస్వంత్ నాగసాయి 14ఆదివారం సాయంత్రం సాయంత్రం 6 గంటల నుంచి కనబడటం లేదు అని చందోలు పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేయగా చందోలు ఎస్ ఐ శివకుమార్‌వెంటనే స్పందించి సాంకేతిక పరిజ్ఞానంతో బాలుడి ఆచూకీ కనుగొని తల్లిదండ్రుల చెంతకు చేర్చారు మరిన్ని వివరాల్లోకెళ్తే ఎస్సై కథనం ప్రకారంపిట్టలవాని పాలెం మండల లోని ఖాజీపాలెం గ్రామానికి చెందిన నాగ సాయి అనే బాలుడు తన తల్లిదండ్రులను డబ్బులు ఇవ్వమని అడగగా నిరాకరించారు. అని దీనితో మనస్తాపం చెంది నాగ సాయి కొంత సొమ్ము తో టికెట్ కొని మద్రాస్ రైల్ ఎక్కి పారిపోయాడు.సాంకేతిక పరిజ్ఞానం తో కనుగొనగా చెన్నై వెళ్లినట్లు గుర్తించారు. తక్కువ సమయం లో కష్టపడి తన అనుభవం తో కేస్ ను చాకచక్యంగాఛేదించిన ఎస్ ఐ శివకుమార్ ను బాలుడి తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు ఎన్నో కేస్ లు ఛేదించి అందరి చేత మన్ననలు పొందారు అంతే కాకుండా తమ శాఖ గురించి ప్రజలకు అవగాహన కలిపించటం కోసం నిత్యం కఠోర శ్రమతో ఉద్యోగ బాధ్యతలు చేస్తూ నేరగాళ్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు అని ప్రజల్లో జోరుగా అభినందనల వెల్లువెత్తుతున్నాయి.ప్రతి ఒక్కరికి ఎస్ ఐ అంటే కుటుంబసభ్యుడిలా ఉంటూ తనదైన శైలి లో ముందుకు సాగుతూ తన సిబ్బందిని కూడా నిబద్ధత తో ఉద్యోగం చేయించడం ఆయన పని తీరుకు దర్పణం పడుతుంది. రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అలంకరించాలి అని ప్రతి ఒక్కరు మనసారా కోరుకుంటున్నారు చందోలు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రామయ్య తో పాటు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు



# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేము వ్యతిరేకం కాదు

## సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్...!!

ఎన్నికల కోడ్ అమలులోఉండగా మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం సమంజసం కాదు...!!

వామపక్షాలను పిలవకుండా ఏక నిర్ణయం తీసుకొని వామపక్షాలను అగౌర పరిచారు...!!

ఇండియా కూటమి బిల్లు అడ్డుకున్నారని తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదు...!!

మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టడం ఎన్డీఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు....!!

నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపతి.ముర్మును ఆహ్వానించకుండా అగౌర పరిచారు ..!!

సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్



**నందికొట్కూరు ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** పార్లమెంటులో జరిగిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేము(వామపక్షాలు) వ్యతిరేకం కాదు అని సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ అన్నారు.పార్లమెంట్ లో131డీలిమిటేషన్ బిల్లు ఓడిపోయిన తర్వాత కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో కూటమి పార్టీలు,ప్రతిపక్ష వై.సి.పి కలిసి మహిళా బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకున్నారని వామపక్షాలపై ఇండియా కూటమి పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీన్ని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు.విజయవాడలో జరిగిన10 వామపక్షాలు స్పష్టం చేశారని సీ.పీ.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ పత్రికా సమావేశంలో తెలిపారు.ఉత్తరాధి రాష్ట్రాల్లో సీట్లు పెంచు కోవడానికి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయడానికి రాజ్యాంగాన్ని సమైక్య స్ఫూర్తిని,ప్రజాస్వామ్యాన్ని,మోడీ కాలరాయాలని చూశారని డి.హరినాథ్ విమర్శించారు.2023 సంవత్సరంలో ఆమోదించిన బిల్లును అమలు కాకుండా ఎన్డీఏ పాలకులే వాయిదా వేసారన్నారు.మహిళా రిజర్వేషన్ అమలు చేయాలనే సంకల్పం వారికి లేదన్నారు.వారికి బలం లేనప్పుడు ప్రతిపక్షాన్ని సంప్రదింపుల ద్వారా ఒప్పించాలన్నారు.ఏకపక్ష నిర్ణయాలే ప్రధాని మరోసారి మహిళలకు క్షమాపణ చెప్పే స్థితి తెచ్చుకున్నారని డి.హరినాథ్ విమర్శించారు.ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతుండగా ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి మోడీ,అమిత్ షా మహిళా ఓటర్లను ప్రలోభ పరచటానికి,దొడ్డి దారిన డీలిమిటేషన్ బిల్లు ఆమోదానికి చేసిన దుష్ట పన్నాగాలను ఇండియా కూటమి ఐక్యంగా తిప్పి కొట్టిందని డి.హరినాథ్ అన్నారు.మణిపూర్లోమహిళను దారుణంగా నడి బజారులో హత్య చేస్తే దేశ ప్రధాని మోదీ కనీసం బాధితురాలిని పరామర్శించలేదని సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ విమర్శించారు.బిల్ కిస్ బాను కేసులో దోషులను విడుదల చేసి పూల దండలతో సత్కరించిన మీరు మహిళా ఉద్ధారకులుగా చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు.సాక్షాత్తు భారత రాష్ట్రపతి ద్రౌపతీ.ముర్మూ నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి పిలవకుండా అగౌరవ పరిచారన్నారు.ఈ కార్యక్రమంలలో సి.పి.ఎం రాష్ట్ర కార్యదర్శి వీ.శ్రీనివాసరావు,సి.పి.ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అక్కినేని.వనజ,న్యూ డెమోక్రసీ నేతలు పోలారి,రామకృష్ణ,ఎం.సీ.పీ.ఐ(యూ)ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# రైతుల త్యాగాలు, మహిళల పోరాటమే అమరావతిని ప్రపంచపటంలో నిలిపింది: ప్రత్తిపాటి

గత పాలకులు అమరావతి విధ్వంసమే లక్ష్యంగా భూములిచ్చిన వారిని వేధింపులకు గురిచేశారు.

ఒంటినిండా రక్తం ధారలు కట్టినా లెక్కచేయకుండా, రాజధాని మహిళలు సాగించిన పోరాటం ఎప్పటికీ మరువలేనిది.

అమరావతి రైతులు, ఆడబిడ్డల పోరాటమే కూటమి పార్టీల విజయానికి బాటలు వేసింది.

రాజధాని ప్రాంత రైతులు, మహిళలు నిర్వహించిన చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి







**చిలకలూరిపేట ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** నాడు రాజధాని నిర్మాణానికి భూములివ్వడంతో జాతీయ గుర్తింపు పొందిన రైతులు, దుర్మార్గుల బారి నుంచి అమరావతిని కాపాడేందుకు చేసిన అలుపెరగని పోరాటంతో మరోసారి దేశానికే గర్వకారణంగా నిలిచారని, వారి పోరాటమే అమరావతిని ప్రపంచపటంలో నిలిపిందని చిలకలూరిపేట శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. రక్తం ధారలు కట్టినా.. తమ పోరాటం ఆపకుండా రాజధాని మహిళలు సాగించిన పోరు.. ఎప్పటికీ మరువలేనిదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి జన్మదినాన్ని పురస్కరించుకొని, అమరావతి రైతులు, మహిళలు తుళ్లూరులో ఏర్పాటు చేసిన ప్రత్యేక పుట్టినరోజు వేడుకల్లో ప్రత్తిపాటి స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజధాని మహిళలు, రైతులతో చంద్రబాబు బర్త్ డే కేక్ కట్ చేయించిన నాయకులు, వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రత్తిపాటి కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

**మహిళల పోరాటమే కూటమి విజయానికి బాటలు వేసింది**

గత పాలకులు అమరావతిపై కక్షకట్టి, ప్రజా రాజధాని నిర్మాణాన్ని నిలిపేసి, భూములిచ్చిన రైతులు, వారి కుటుంబాలపై దుర్మార్గాలకు పాల్పడ్డారని, మాటల్లో చెప్పలేని విధంగా ఇబ్బందులకు గురిచేశారని ప్రత్తిపాటి చెప్పారు. జగన్.. వైసీపీనేతల దాష్టీకాలు, దుర్మార్గాలు, వేధింపులు, కక్షసాధింపుల్ని తట్టుకొని మొక్కవోని సంకల్పంతో రాజధాని పరిరక్షణే ధ్యేయంగా మహిళలు, రైతులు చేసిన పోరాటమే కూటమి పార్టీల విజయానికి బాటలు వేసి ఎన్డీయేకు తిరుగులేని మెజారిటీ కట్టబెట్టిందన్నారు. న్యాయస్థానం నుంచి దేవస్థానం పేరిట రాజధాని ప్రాంత వాసులు చేసిన పోరాటం ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

**నేటికి అమరావతిపై జగన్ దుష్ప్రచారం...**

ఐదేళ్లు రాజధానిని విధ్వంసం చేసింది చాలక..ఇప్పటికీ జగన్..వైసీపీనేతలు అమరావతిపై దుష్ప్రచారం చేస్తున్నారని, తమకుట్రలు, కుతంత్రాలు అమలు చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. పిచ్చి ఆలోచనలు, మతిలేని ప్రతిపాదనలతో తమను తాము గొప్పగా చిత్రీకరించుకుంటూ ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

**అమరావతిని ఉత్తమ రాజధానిగా నిలపాలన్నదే**

ప్రపంచంలోని అన్ని దేశాల రాజధానుల కంటే మిన్నగా అమదావతిని నిర్మించాలన్నదే చంద్రబాబు ఆలోచనని, దానిలో భాగంగానే నిర్మాణ పనుల్ని వేగంగా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాజధానికి చట్టబద్ధత కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని ప్రత్తిపాటి చెప్పారు. అసెంబ్లీ ఆమోదం మొదలు రాష్ట్రపతి ముద్రవరకు ప్రతి దానిలో ఆయన పాత్ర సుస్పష్టమన్నారు. రైతుల త్యాగాలకు చంద్రబాబు వల్లే గుర్తింపు వచ్చిందని, ఆయన చెప్పిన వెంటనే రైతుల వద్దకు వచ్చి భూములివ్వాలని నాడు తాను, మరికొందరు నాయకులు కోరిన విషయాన్ని ప్రత్తిపాటి ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాడు భూ సమీకరణలో తెనాలి శ్రావణ్ కుమార్ కృషి ఎంతో ఉందని ప్రత్తిపాటి చెప్పారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన



**యర్రగొండపాలెం ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా పోలీస్ శాఖ పలు చర్యలు చేపట్టింది.అందులో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు, ముఖ్యంగా బ్లాక్ స్పాట్లు గుర్తించిన ప్రదేశాల్లో కుంభాకార దర్పణాలు అమర్చడం ద్వారా వాహణదారు ల భద్రతను పెంచే దిశగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు,మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు పర్యవేక్షణలో యర్రగొండపాలెం సిఐ అజయ్ కుమార్,ఎస్సై దేవకుమార్ మండలంలో నరసాయిపాలెం ప్రమాదకరమైన మలుపులు, జంక్షన్లు,యూటర్న్,విజిబిలిటి తక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించారు. ఈ ప్రాంతాల్లో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించేలా కుంభాకార దర్పణాలపై సైన్ బోర్డు కనిపించే విధంగా ఏర్పాలు చేశామని ఎస్సై దేవకుమార్ తెలిపారు. ఈ దర్పణాలు వాహనదారులకు ముందస్తు అవగాహన కల్పించి, వాహనాల ప్రమాదాలను నివారించడంలో ఎంతో ఉపయోగపడతాయని ఎస్సై దేవకుమార్ తెలిపారు. ఎగ నియంతంత్రణ పాటించడం, మలుపులవద్ద వాహ నాలను జాగ్రత్తగా నడపడం, రోడ్డు పరిస్థితులను గమనించడం వంటి అంశాలను ఖచ్చితంగా అనుసరించాలని ఆయన అన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో టైలర్ కుమారుడికి ఆల్ ఇండియా 1,080 వ ర్యాంకు



**ఆలమూరు,ఏప్రియల్ 21(అఖండ భూమి న్యూస్):** ఆల్ ఇండియా స్థాయిలో జరిగిన జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన పేరూరి దివ్య నాగ మణికంఠ ఈశ్వరుడు 1,080 ర్యాంకు సాధించాడు. చెముడులంక జెడ్పీ హైస్కూల్లో పదో తరగతి వరకూ చదివిన ఈ విద్యార్థి రాజమహేంద్రవరం చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. తల్లిదండ్రులు రవి,దేవి లు టైలరింగ్ పనిచేస్తుంటారు.టిప్ టాప్ టైలర్ గా లంక గ్రామంలో ఈ దంపతులకు మంచి గుర్తింపు ఉంది.గత ఎడాది వీరి పెద్ద కుమారుడు రామ సురేష్ కూడా జెఈఈ మెయిన్స్ లో 1,369 ర్యాంకు సాధించి అస్సాం సిల్చార్ ఎన్ఐటీ లో ఇంజనీరింగ్ చదువుతున్నాడు.అన్నయ్య కంటె తమ్ముడు కి ఇప్పుడు మంచి ర్యాంకు వచ్చింది.దేశంలో ప్రముఖ ఎన్ఐటి కళాశాలల్లో సీటు దక్కనుంది.అరుదైన ర్యాంకు సాధించిన ఈ విద్యార్థిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు,తదితరులు అభినందించారు.

# గొలుగొండ మండల కేంద్రంలో ఉత్సాహంగా బడి-పిలుస్తుంది కార్యక్రమం

-బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేరిక కోసం భారీ అవగాహన ర్యాలీ

-ప్రభుత్వ పాఠశాలల సదుపాయాలపై మానవహారం ద్వారా చైతన్యం





**గొలుగొండ ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘బడి-పిలుస్తుంది’ కార్యక్రమంలో భాగంగా గొలుగొండ మండల కేంద్రంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. గొలుగొండ మోడల్ ప్రైమరీ పాఠశాల మరియు జోగంపేట ఉన్నత పాఠశాల సిబ్బంది సంయుక్తంగా మండల విద్యాశాఖ అధికారులు ఓ. సత్యనారాయణ, కృష్ణ ప్రసాద్ మరియు జోగంపేట ప్రధానోపాధ్యాయులు నాగభూషణం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ర్యాలీ సందర్భంగా “ప్రభుత్వ పాఠశాలలో చేరండి -- మీ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయండి” అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో తిరిగి బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను ప్రోత్సహించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్యపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ ఎస్సై రామారావు, మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసు, ఉపాధ్యాయులు బానోజీరావు, బాలకృష్ణ, ఉమ, జోగంపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రామరాజు, సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు కె. లక్ష్మీనారాయణ, బి. చిరంజీవి మరియు మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త గోళ్ళవిడిపిలో బడి బాట సంబరాలు



**ఎర్రగొండపాలెం, ఆర్ సి ఇంచార్జ్ ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్త గోళ్ళవిడిపి గ్రామంలో బడి పిలుస్తుంది కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాశాఖాధికారులు ఆంజనేయులు,మల్లు నాయక్,హెడ్‌మాస్టరులు బాలునాయక్,బాబులు నాయక్ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు,విద్యార్థులు కలిసి రంగురంగుల జెండాలు,ప్లకార్డులతో గ్రామంలో విద్యా నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,ఉచిత పుస్తకాలు,యూనిఫాంలు,మధ్యాహ్న భోజనం,తల్లికి వందనం,డిజిటల్ బోధన వంటి సదుపాయాలను ప్రజలకు వివరించారు.ర్యాలీ అనంతరం పాఠశాలలో 40 మంది విద్యార్థులను 6వ తరగతిలో,8 మంది విద్యార్థులను 1వ తరగతిలో చేర్పించారు.ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మంచి భవిష్యత్తు అందించాలని కోరారు.అలాగే పాఠశాలలో నిర్వహిస్తున్న బ్రిడ్జి కోర్సు పరీక్షలను ఎంఈఓలు పరిశీలించి,విద్యార్థుల అభ్యాస స్థాయిని తెలుసుకుని ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు.సెన్సెస్ ( జనాభా లెక్కలు) పై డిబేట్,వ్యాస రచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్స్ బాలు నాయక్, బాబులు నాయక్ ఉపాధ్యాయులు,నాగేశ్వర నాయక్,అబ్దుల్ కలాం,ఎంపీ ఆంజనేయులు,మల్లిఖార్జున రెడ్డి,వినయ్ కుమార్, గ్రామ పెద్దలు,చెన్నయ్య ఎస్ఎంసీ సభ్యులు,తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



**యర్రగొండపాలెం, ఆర్ సి ఇంచార్జ్ ) ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని వీరభద్రపురం గ్రామంలో మేకల నాగరాజు (22) అనే యువకుడు మేకల మేత కొరకు సుబాబుల్ చెట్టు ఎక్కి కొమ్మలను కొదుతుండగా ప్రమాదవశాత్తు 11 ఎం విద్యుత్ లైన్ తీగలకు కొమ్మలు తగలడంతో షాక్ కు గురై అతను చెట్టు పైనే మృతి చెందాడు.

# నందీశ్వరస్వామికి విశేషపూజ



**శ్రీశైలం ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి శనగల బసవన్న స్వామివారికివిశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా సర్కారీసేవగా ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**జి.మాడుగుల, ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** మహిళలపై జరిగే నేరాలను అరికట్టడం కోసం సమాజం మొత్తం ముందుకు రావాలని, మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఐ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఆయన ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు,ఎస్ఐ సాయిరామ్ పడాల్, పోలీస్ సిబ్బందితో కలిసి స్థానిక ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో భాగంగా విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేసి, మహిళలపై నేరాలను ఖండిస్తూ నినాదాలు చేశారు. అనంతరం జి.మాడుగులలోని ప్రధాన కూడళ్లలో మరియు పాఠశాలల్లో మహిళల భద్రతపై పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలం ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# హిజ్రా హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్ష



**ఆలమూరు,ఏప్రియల్ 21(అఖండ భూమి న్యూస్):** హిజ్రా హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 15వేలు జరిమానా విధిస్తూ రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎస్ ఉమా సునంద తీర్పునిచ్చారు. దీనికి సంబంధించి రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జీ నరేష్ వివరాలను వెల్లడిస్తూ ఆలమూరు మండలం జొన్నాడలో 13 మే 2023 సంవత్సరంలో సంచలనం సృష్టించిన తాడేపల్లిగూడెం మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన (రాజమండ్రిలో నివాసం ఉంటున్న) మరపట్ల ఆనంద్ (ఆనంది) హిజ్రా హత్యకు సంబంధించి ఆలమూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా ఈ కేసును చాలెంజిగా తీసుకున్న పోలీసులు వారి వద్దగల సాంకేతిక పరిజ్ఞానంతో అతి తక్కువ సమయంలో దర్యాప్తు చేసి 30 మే 2023న కేతా భరత్ వెంకట సుదీర్ (పెద్ద కేతా), వీలు కళ్యాణ్ (కల్లి), సింగంపల్లి కార్తికేయ (సోను), లను ముద్దాయిలుగా గుర్తించి వారిని అరెస్టు చేసి విచారించగా ఆనందిని తామే హత్య చేసి ఆమె వద్ద గల రూ. 5 వేలను దొంగిలించి మృతదేహాన్ని ప్రక్కనే గల పంట కాలవలో పడేసినట్లు అంగీకరించడంతో ముగ్గురు ముద్దాయిలను కోర్టుకు హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. అప్పటినుండి వాదోపవాదములు విన్న న్యాయమూర్తి ముగ్గురు ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ. 15 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు వారు తెలిపారు. అతి తక్కువ సమయంలో ముద్దాయిలను అరెస్టు చేసిన ఆలమూరు పోలీసులను జిల్లా ఎస్పీ, డీఎస్పీలు అభినందించారు.

# బడిబాట కార్యక్రమం పై విద్యార్థుల ర్యాలీ




**మాచవరం ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మెరుగైన విద్యలు అందిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలో చదివినారు ఎంతోమంది విద్యార్థులు నేటి ఉన్నత స్థాయిలో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులతో పాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం తల్లికి వందనం లాంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు అలాగే ఉచిత పుస్తకాలు యూనిఫామ్ స్కూల్ బ్యాగ్స్ కూడా అందజేస్తున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ శాతం చేరాలని ఎంఈఓ సూచించారు ఈ బడిబాట ర్యాలీలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏ.ఎల్.పురంలో లిక్విడ్ గంజాయి రవాణా అడ్డగింపు ఇద్దరు అరెస్ట్

బైక్‌పై తరలింపు ప్రయత్నం విఫలం -- 1 కిలో గంజాయి, వాహనం, మొబైళ్లు స్వాధీనం



**గొలుగొండ ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కృష్ణదేవిపేట ఎస్ఐ రిషికేశ్వరావు మరియు సిబ్బందితో మంగళవారం ఎఎల్పురం గ్రామ శివారులో ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కేటీఎం మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి తనిఖీ చేశారు. తనిఖీలో వారి వద్ద నుంచి సుమారు 1 కిలో లిక్విడ్ గంజాయి బయటపడింది. పట్టుబడిన వ్యక్తులు గుంటూరు జిల్లాకు చెందిన పెద్దిపాగా శ్రీకాంత్, కారుమూరి జోషేప్ తంబీగా పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుంచి లిక్విడ్ గంజాయి తో పాటు ద్విచక్ర వాహనం మరియు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్వో మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనం కోసం నిరంతర శ్రామికుడు ఎరిక్సన్ బాబు



**ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ యర్రగొండపాలెం నియోజకవర్గం పుల్లలచెరువు మండలంలోని కుందంపల్లి గ్రామానికి చెందిన బైపునేని రమేష్ శిరీష దంపతుల కుమారుడు ప్రణయ్ చౌదరి. ఇతను గత కొన్ని సంవత్సరాలనుండి వినికిడి సమస్యతో బాధ పడుతున్నాడు.విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రత్యేక చొరవతో గత వారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును నేరుగా కలిసి సమస్య వివరించారు.వెంటనే స్పందించిన చంద్రబాబు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఆసుపత్రి వారితో మాట్లాడి వినికిడి మిషన్ ఇప్పించాలని కోరారు.దీంతో నేడు గుంటూరు బయ్యా ఇ ఎన్ టి హాస్పిటల్ లో 8 లక్షల రూపాయల విలువైన వినికిడి మిషన్ ను ప్రణయ్ కు చంద్రబాబు ఆదేశాలతో ఉచితంగా అందించేలా కృషి చేశారు.దీంతో ఆ కుటుంబం సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎరిక్షన్ బాబు ప్రణయ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# పోగొట్టుకున్న పర్సు అందజేసిన పోలీసులు



**త్రిపురాంతకం,ఆర్ సి ఇంచార్జ్ ) ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** పోగొట్టుకున్న మహిళ పర్సును పోలీసులు తిరిగి అందజేశారు.ఈ నెల 20వ తేదిన త్రిపురాంతకం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన చెన్నుబోయిన సౌభాగ్యం అను మహిళ మధ్యాహ్నం రాజస్థాన్ స్వీట్ షాప్ మరియు బేకరీ వద్ద పరుసు పోగొట్టుకుని పోయిన విషయం గ్రహించి వెంటనే పోలీస్ స్టేసన్ వెళ్లగా తక్షణం పోలీసు వారు స్పందించి సీసీ కెమెరాలు పరిశీలించి సదరు పోయిన పర్సును అందులో ఉన్న 10,000 రూపాయల డబ్బులను తిరిగి ఆమెకు అప్పగించారు.

# ముగిసిన జనాభా గణన 2027 శిక్షణ తరగతులు



**మాచవరం ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** మాచవరం లోని జీకే పబ్లిక్ హై స్కూల్లో గత మూడు రోజులుగా జనాభా గణన 2027 పై ఎనిమిది మీటర్లకు సూపర్వైజర్లకు నిర్వహించిన శిక్షణ తరగతులు ముగిశాయి. గత మూడు రోజులుగా ఈ శిక్షణ తరగతుల్లో జనాభా గణన నమోదులో తీసుకోవలసిన ప్రక్రియలపై ఫీల్డ్ ట్రైనర్స్ శిక్షణ ఇచ్చారు. మే ఒకటో తేదీ నుండి శిక్షణ పొందిన ఎనిమినేటర్లు, సూపర్వైజర్లు ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి జనాభా గణన సర్వే నిర్వహిస్తారన్నారు .అలాగే ప్రజలు నేరుగా ప్రభుత్వ వెబ్సైట్ ద్వారా స్వీయ గణన కూడా చేసుకొని తమ ఇంటికి మరియు కుటుంబ సభ్యుల సంబంధించిన వివరాలను ఆన్లైన్లో పొందుపరచుకోవచ్చు అన్నారు ఈ శిక్షణ తరగతుల్లో మాచవరం మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు డిప్యూటీ తాసిల్దార్ కీర్తి సుధా స్రవంతి ఫీల్డ్ ట్రైనర్స్ కోటేశ్వరరావు రామరాజు పాల్గొన్నారు

# అగ్నిప్రమాద బాధితులకు చీడిగుమ్మల అన్నపూర్ణ ఆలయ కమిటీ సహాయం

-నగదు, బియ్యం అందజేసి అండగా నిలిచిన స్థానిక నేతలు



**గొలుగొండ ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం ఏఎల్ పురం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు పూర్తిగా దగ్ధమై నష్టపోయిన బాధిత కుటుంబానికి సహాయహస్తం అందింది. పావడ కృష్ణ--విజయ దంపతులకు చీడిగుమ్మల శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూ.5వేలు నగదుతో పాటు 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ జడ్పిటిసి గిరిబాబు, స్థానిక ఎంపీటీసీ చింతల బుల్లి ప్రసాద్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కసిరెడ్డి సత్యనారాయణ, చుక్క రాము తదితరులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే యూత్ అధ్యక్షుడు దిగుమతి రమేష్, తామరపల్లి శివ, దూరి సత్తిబాబు, కొమోజీ ప్రసాద్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని తమ సహకారం అందించారు. గ్రామస్థులు కూడా బాధిత కుటుంబానికి తోడ్పాటును అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు.

# ఐసిఐ జాతీయ అధ్యక్షునిగా డాక్టర్ ఆర్వీఆర్

- విశాఖ వాసికి దక్కిన గౌరవం





**విశాఖపట్నం ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** వ్యక్తిత్వ వికాస నైపుణ్య శిక్షణలో, ఉత్తమ కార్పొరేట్ శిక్షకులను తయారు చేయడంలో, సమాజ హిత కార్యక్రమాలను నిర్వహించడంలో పేరుపొందిన ప్రముఖ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ జాతీయ అధ్యక్షునిగా విశాఖపట్నం కు చెందిన డాక్టర్ ఆర్ వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు విశాఖ ఉక్కు నగరంలోని స్టీల్ క్లబ్ లో నిర్వహించిన ఇంపాక్ట్ జాతీయ వేడుకలలో ఆయన పదవీ బాధ్యతలను స్వీకరించారు. ప్రముఖ ఇంటర్నేషనల్ మాస్టర్ మోటివేషనల్ స్పీకర్, కోచ్ గంప నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ - ఐ సి ఐ - ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ 30 ఏళ్ల ప్రస్తానాన్ని ఇటీవలే పూర్తిచేసుకుంది. జాతీయ అధ్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ ఆర్ వి ఆర్ ను డాక్టర్ గంప నాగేశ్వరరావు, తాజా మాజీ అధ్యక్షులు కే మాధవి, మాజీ జాతీయ అధ్యక్షులు సోను శ్రీనివాస్ ఇతర జాతీయ నాయకులు అభినందించి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అతన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. నూతన కార్యవర్గం, క్లబ్బుల అధ్యక్షుల సహకారంతో ఐ సి ఐ ని మరింత ఎత్తుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు నాయకత్వాన్ని మరింత దృఢపరిచేందుకు , 1026 క్లబ్బుల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఐ హెడ్ బోర్డ్, అడ్వైజరీ బోర్డ్ సభ్యులు, జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఏ ఉదయ్ భాస్కర్, పల్లంటి చిరంజీవి, హోస్ట్ రీజియన్స్ ప్రతినిధులు గిరి ప్రసాద్, కె ఆర్ కె రాజు, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, దేశంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఇంపాక్ట్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా

చంద్రబాబుపై పెంచుకుంటున్న ఈర్ష్యాద్వేషాలే జగన్ ను పతనం చేస్తాయి

పట్టణ వైసీపీనేత, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ అబ్దుల్లా చేరికతో టీడీపీ బలపడుతుంది.

ప్రత్తిపాటి సమక్షంలో కుటుంబసమేతంగా టీడీపీలో చేరిన వైసీపీనేత, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ అబ్దుల్లా.



**చిలకలూరిపేట ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్ ):** ఐదేళ్ల పాలనతో విసిగివేసారిపోయే ప్రజలు 2024 ఎన్నికల్లో జగన్ కు గట్టిగా బుద్ధిచెప్పి, వైసీపీని 11 స్థానాలకు పరిమితం చేశారని, అయినా వైసీపీ నాయకత్వ ఆలోచనల్లో ఏమాత్రం మార్పురాలేదని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేట మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, పార్టీ ఆవిర్భావం నుంచి వైసీపీలో కొనసాగుతున్న ఆ పార్టీ సీనియర్ నాయకుడు షేక్ అబ్దుల్లా మంగళవారం ప్రత్తిపాటి సమక్షంలో తన కుటుంబసభ్యులతో కలిసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అబ్దుల్లాకు, ఆయన కుటుంబసభ్యులకు తెలుగుదేశం కండువాలు కప్పి, ప్రత్తిపాటి పార్టీలోకి స్వాగతించారు.

**చంద్రబాబుపై ఈర్ష్యాద్వేషాలే జగన్ ను పతనం చేస్తాయి**

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఈర్ష్యాద్వేషంతో జగన్ తనను తాను పతనావస్థకు చేర్చుకుంటున్నాడని, వ్యక్తులపై ద్వేషంతో రాష్ట్రానికి అన్యాయం చేయాలనుకోవడం ముమ్మాటికీ మూర్ఖత్వమే అవుతుందన్నారు. అబ్దుల్లా చేరికతో పట్టణంలో టీడీపీ మరింత బలపడుతుందన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా అబ్దుల్లా క్రమశిక్షణతో పనిచేస్తారనే నమ్మకం తమకుందన్నారు.

**టీడీపీలో చేరిన షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ..**

తన ఆరోగ్యాన్ని, వయసును లెక్కచేయకుండా ప్రజల సంతోషం కోసం చంద్రబాబు పడుతున్న కష్టం చూస్తుంటే ఎవరికైనా మనసుకు బాధకలుగుతుందని, అలాంటిది జగన్, వైసీపీ నేతలు మాత్రం నిత్యం కూటమి ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి పై దుమ్మెత్తిపోయడమే పనిగా పెట్టుకున్నారని అబ్దుల్లా పేర్కొన్నారు. జగన్ అమరావతిపై ఎన్ని కుట్రలు చేసినా, చంద్రబాబు అనుకున్నది సాధించి తీరతాడన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గాన్ని వేల కోట్ల నిధులతో సమగ్రంగా అభివృద్ధి చేసి, రాష్ట్ర రాజకీయ చిత్ర పటంలో చిలకలూరిపేటకు ఎనలేని గుర్తింపును తెచ్చిన ప్రత్తిపాటి పుల్లారావు గారి నాయకత్వంలో పని చేయడానికి తాను సిద్ధపడి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగిందని ఈ సందర్భంగా షేక్ అబ్దుల్లా తెలియజేశారు.తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రత్తిపాటి పుల్లారావు వంటి నిబద్ధత కలిగిన నాయకుడిని ఎన్నడూ చూడలేదని, మూడు దశాబ్దాల ప్రత్తిపాటి రాజకీయ ప్రస్థానం పేట అభివృద్ధి రూపంలో ప్రతి ఒక్కరికీ కనబడుతుందని,ఆ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడినై ఈ రోజు పార్టీ లో చేరడం జరిగిందని ఈ సందర్భంగా అబ్దుల్లా తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, షేక్ మస్తాన్ వలి, వేటపాలెం సుభాని, నాగండ్ల రాంబాబు, బ్రహ్మయ్య, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన కార్యక్రమం

యండి ఫారూఖ్.



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** రైతులు పచ్చిరొట్ట పంటల సాగు ద్వారా భూసారం పెంపు, సమతుల్యంగా ఎరువులు వినియోగం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏడిఏ లక్ష్మి అన్నారు. మంగళవారం రాంభట్ల వారి పాలెం గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్ అధ్యక్షత వహించారు. పచ్చిరొట్ట ప్రాముఖ్యత, ఎరువులు వినియోగం, భూసార పరీక్షలు ఆవశ్యకత తదితర విషయాల గురించి రైతులకు వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్ అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఏపీ సీ ఎన్ ఎఫ్ ద్వారా అందిస్తున్న పీఎండీఎస్ విత్తనాల ప్రాముఖ్యత, సహజ వ్యవసాయ విధానాలు తద్వారా కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఫార్మర్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ విధానం రైతులు పొందే ఆవశ్యకతను మరియు విత్తనాల ఎంపిక కొనుగోలు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఉద్యాన సహాయకురాలు సరిత రైతులకు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ,అభ్యుదయ రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, పలువురు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముంగర్లపాలెంలో ఘనంగా పోషణ్ పక్వాడా కార్యక్రమం



**గొలుగొండ ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండమండలంలోని ముంగర్లపాలెం అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్త జి. రాజేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భిణీలు మరియు చిన్నారులకు పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోషకాహార వంటకాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ పి. సత్యవతి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. నిత్యం తీసుకునే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలని, హరితాహారం వినియోగంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆశా వర్కర్ ఎన్. వరలక్ష్మి మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని, తల్లులు చిన్నతనం నుంచే పిల్లల ఆహారంపై శ్రద్ధ వహించాలని కోరారు. ముఖ్యంగా రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగంపై మహిళలకు ప్రత్యేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోషకాహారంపై అవగాహన పెంపొందించుకున్నారు.

# రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, ప్రయాణికులు







**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి సిహెచ్ రాంబాబు చెరుకుపల్లి ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని గుల్లపల్లి కోటి సెంటర్, పాత ఆంధ్ర బ్యాంకు సమీపంలో 216 జాతీయ రహదారి పైన ఆక్రమణాలతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పైనే తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకుని చిరు వ్యాపారాలు చేస్తుండడం పరిపాటిగా మారిపోయింది. అదేవిధంగా పాత ఆంధ్ర బ్యాంకు సమీపంలో విజయ రహదారిపై ఆటోలు ఇతర వాహనాలు నిలుపుదల చేసి వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు కలిగిస్తూ ప్రయాణికులను ఇక్కట్లకు గురి చేస్తున్నారు. ఫుట్పాత్ పైన చిరు వ్యాపారం చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ఒకరికి ఒకరు పోటాపోటీగా కావాలని రోడ్డుపైన తోపుడు బండ్లు పెట్టి మరీ వ్యాపారాలు చేస్తుండడం గమనార్హం. మనల్ని ఎవరు అడుగుతారులే.... అడిగితే స్థానిక రాజకీయ నాయకులతో ఫోన్లు చేపించలేమా..... అనేటువంటి వైఖరి వ్యక్తం చేస్తుండడం ఇటు గ్రామస్తులకు, అటు ప్రయాణికులకు సైతం విస్మయానికి గురిచేస్తుంది. ఈ ఆక్రమణల కారణంగా నిత్యం ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అవరోధాలు ఏర్పడుతున్నాయి. ఇదేమని అడిగిన వాహన్దారులపై సైతం ఈ చిరు వ్యాపారులు దాడులు చేసే విధంగా ప్రవర్తించడం విశేషం. ఇంత జరుగుతున్న జాతీయ రహదారి భద్రత అధికారులు కానీ లేదా స్థానిక పోలీసు అధికారులు కానీ ఈ సమస్యలపై దృష్టి సారించకపోవడం మరిన్ని విమర్శలకు దారితీస్తుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి నిత్యం ప్రజలు ప్రయాణికులు వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి రోడ్డుపై ఆక్రమణ వ్యాపారాలను, వాహనాలను తొలగించి ప్రజల రవాణా సౌకర్యాలకు కనీస వెసులుబాటు కల్పించాలని ప్రజలు, ప్రయాణికులు, వాహందారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కేజీబీవీ విద్యార్థులకు ఇంటర్న్షిప్ సర్టిఫికెట్ల పంపిణీ

ప్రిన్సిపల్ లీల్లీ ప్రకాష్ వాణి





**పుల్లల చెరువు ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** వృత్తివిద్యా కోర్సుతో భవిష్యత్లో మెరుగైన అవకాశాలు ఉంటా యని పుల్లలచెరువు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి, ఐటి ఉపాధ్యాయులు పేర్కొ న్నారు. సోమవారం మండల కేంద్రం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఒకేషనల్ విద్యార్థులకు ఇంటర్న్షిప్ పూర్తయి నందున వారికి ఎంఈవోలు , ఇందిరా ప్రసాద్, వెంకట భాస్కర్, చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వేసవిలో చదువు గాడితప్పకుండా అందించిన మెటీరియల్ ఉపయోగించుకొని చదువు మీద ధ్యాస కొనసాగిం చాలన్నారు. ప్రతి విద్యార్థి కూడా బాగా చదువుకొని ఉన్నతస్థాయిలో ఉండాలని, తల్లిదండ్రులకు, గురు వులకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాం క్షించారు. అనంతరం 10 రోజులపాటు ఇంటర్న్షి ప్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, టీ షర్ట్, టూల్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి, , , ఒకే షనల్ అధ్యాపకులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

# శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 19మంది ఆయాల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల



**శంఖవరం ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరంలో గల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం పరిధిలోగల శంఖవరం రౌతులపూడి మండలాల్లోని అంగనవాడి కేంద్రాలలో సహాయకురాళ్ళ (ఆయాలు)ను నియమించేందుకు నోటిఫికేషన్ విడుదలైనట్లు సిడిపిఓ పర్వత వెంకటలక్ష్మి పేర్కొన్నారు. శంఖవరం మండలంలోని శంఖవరం 3, డి పోలవరం, కె జంగాలపేట, రాజవరం, మాసంపల్లి, ఆవెల్తి, ఓంద్రేగుల, డి మల్లాపురం, అంకంపాలెం గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో ఆయాల నియామకానికి, రౌతులపూడి మండలంలో దబ్బాది, సత్యవరం, గిన్నెలారం, పెద్దూరు, ఆర్ వి పురం, రాఘవపట్నం, ఎస్ పైడిపాల 2, ఎన్ వి నగరం, ఎం కొత్తూరు, రౌతులపూడి 3 అంగన్వాడీ కేంద్రాల్లో ఆయాల నియామకానికి మంగళవారం నోటిఫికేషన్ సిడిపిఓ వెంకటలక్ష్మి విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ సహాయకురాలి ఉద్యోగానికి దరఖాస్తు చేసేవారు స్థానికంగా నివసిస్తూ, వివాహితులై ఉండాలని, పదోతరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, 1.7.2026 నాటికి 21 ఏళ్లు నిండి 35 ఏళ్ల లోపు ఉండాలని, విద్యార్హతలు, కుల ధ్రువీకరణ పత్రాలు, తదితర నకళ్ళపై గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ చేసి ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు శంఖవరంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద దరఖాస్తులను ఈ నెల 21 నుండి ఉంది, మే 6 లోపున అందించి, రసీదు పొందాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన రిజర్వేషన్లను అనుసరించి దరఖాస్తుదారులలో అర్హులకు సెలక్షన్ కమిటీ ద్వారా ఇంటర్వ్యూ జరుగుతుందన్నారు. వివరాలకు శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సంప్రదించాలని సిడిపిఓ వెంకటలక్ష్మి సూచించారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మెరుగుపడాలని ఆరేపల్లి గుళ్లో జనసేన పార్టీ పూజలు



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మెరుగుపడాలని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మత్తి భాస్కరరావు ఆరేపల్లి గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మత్తి అనురాధ ఆధ్వర్యంలో విశేష ఆకు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తి భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అందుకు పవన్ కళ్యాణ్ గారి కృషి ఎంతో ప్రధానమైనదని అన్నారు.పూజా కార్యక్రమంలో బాలాజీ యానాదిరావు, పి రామారావు, సుబ్రహ్మణ్యం, తాత పోలేరయ్య ,గూడపాటి శ్రీనివాసరావు, వీర మహిళలు, జనసేన పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కోవచ్చు

## మండల వ్యవసాయ అధికారి బి. ఉషారాణి

**దేవనకొండ, ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా పంటలను కాపాడుకోవచ్చని దేవనకొండ మండల వ్యవసాయ అధికారి బి. ఉషారాణి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి 'ప్రకృతి వ్యవసాయం – ఎల్నినో ప్రభావం'పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.



**ఈ సందర్భంగా ఆమె వెల్లడించిన కీలక అంశాలు:**

వేసవి దుక్కులతో చీడపీడల నివారణ: వేసవిలో నేలను లోతుగా దున్నుకోవడం వల్ల భూమిలో ఉండే చీడపీడల కోశస్థ దశలు సూర్యరశ్మికి గురై నశిస్తాయని తెలిపారు. వాలుకు అడ్డంగా దున్నడం వల్ల వర్షపు నీరు భూమిలో ఇంకి, నేల కోతకు గురికాకుండా తేమ నిల్వ సామర్థ్యం పెరుగుతుందని వివరించారు.

**ఎల్నినో ప్రభావం – ప్రత్యామ్నాయ పంటలు:** భారత వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతల మార్పుల (ఎల్నినో) వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా లేదా ఆలస్యంగా వచ్చే అవకాశం ఉంది. కాబట్టి రైతులు తక్కువ నీటితో, తక్కువ కాల వ్యవధిలో పండే పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు.

**ఎర్ర నేలల్లో:** ఆముదం, సజ్జ, కొర్ర, కంది సాగు చేయాలి.

**నల్ల రేగడి నేలల్లో:** అధిక పెట్టుబడి అయ్యే ఉల్లికి బదులు కుసుమ, కంది పంటలు వేసుకోవాలి.

**పి.ఎం.డి.ఎస్ ప్రాముఖ్యత:** తొలకరి వర్షాలు ఆలస్యమైనా భూమిని ఎండల ప్రభావం నుండి రక్షించేందుకు 'ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్'విధానం ఎంతో మేలైనదని తెలిపారు. దీనివల్ల నేలలో సహజ సిద్ధంగా నత్రజని, కార్బన్ పెరిగి భూమి సారవంతం అవుతుందని, ఎల్నినో వంటి విపత్కర పరిస్థితులను తట్టుకునే శక్తి భూమికి వస్తుందని పేర్కొన్నారు.

సహజ సిద్ధ కషాయాల వాడకం: చీడపీడల నివారణకు రసాయన మందులు వాడకుండా, ఆవు పేడ, మూత్రం మరియు స్థానిక ఆకులతో తయారు చేసిన కషాయాలను పిచికారీ చేయడంపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు (గూజూరు) రంగన్న, అబ్దుల్ సలాం, మల్లికార్జున, డి.ఎం.ఎం.టి బి. రంగస్వామి, ఎం.టి సుధాకర్ మరియు మండలంలోని అన్ని ఆర్.ఎస్.కె సిబ్బంది పాల్గొన్నారు.

# మేడే ఉద్యమ స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

## మే డే ను విజయవంతం చేద్దాం....

## సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి....

**భువనగిరి ఏప్రిల్ 21. (అఖండభూమి న్యూస్):** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లపై దేశవ్యాప్తంగా కార్మికులు, శ్రామికులు, ఉద్యోగులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికులపై ప్రత్యక్ష దాడిగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కుదించే కుట్రలో భాగమే నూతన లేబర్ కోడ్లు అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. నూతన లేబర్ కోడ్ల అమలు వలన ఉద్యోగ





భద్రత, కనీస వేతనం, సామాజిక భద్రత, పని స్థల రక్షణ అన్ని ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మే డే పోరాట ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మే 1న జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, గ్రామాలు, వాడవాడలా ఘనంగా నిర్వహించుకునేందుకు





కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, జిల్లా కార్యదర్శి ఎండి ఇమ్రాన్, సహాయ కార్యదర్శి గోపగాని రాజు, నాయకులు సామల శోభన్ బాబు, జంగ నరసయ్య, ముంతాజ్ బేగం, బాగుల వసంత, కళ్లెం సిద్దులు, రవి, సైదులు, రాజు, కృష్ణ, నరసింహ, జగన్, తదితరులు పాల్గొన్నారు....

# యువతను మత్తులోకి దించి అధికారం చలాయిస్తున్న రాజకీయ నాయకులు

## పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆరోపణ....





**భూదాన్ పోచంపల్లి ఏప్రిల్ 21.(అఖండభూమి న్యూస్):** దేశంలో, రాష్ట్రంలో విచ్చలవిడిగా మాదక ద్రవ్యాల అమ్మకాలు యదేచ్ఛగా సాగుతుంటే పాలక ప్రభుత్వాలు, అధికారులు చోద్యం చూస్తూ, యువతను మత్తులో మునిగేలా చేసి, రాజకీయ నేతలు తమ ప్రభుత్వ వైఫల్యాలను కప్పుపుచ్చుకుంటున్నాయని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ఆరోపించారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని రమాదేవి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జిల్లా 9వ మహాసభల సందర్భంగా మహాసభ ప్రాంగణంలో బిగిపిడికి జెండాను సంఘం జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నేటి పాలకులు యువతను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాల్సింది పోయి, యువతను మద్యం, మాదకద్రవ్యాల వంటి వ్యసనాల ఊబిలోకి నెట్టి తమ అధికారాలను కాపాడుకుంటున్నాయని ఆరోపించారు. యువత లో ప్రశ్నించే





తత్వాన్ని కోల్పోయేలా చేసి, మత్తులో ముంచి, పాలన సాగించడం పాలకుల కుట్రలో భాగమేనని స్పష్టం చేశారు. దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరుకున్న, ఉపాధి అవకాశాలు కల్పించకుండా కేవలం ఎన్నికల సమయంలో బూటకపు హామీలతో యువతను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ, నోటిఫికేషన్లలో జాప్యంతో లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలు అగమ్య గోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితులలో యువత మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా, పాలకుల తప్పుడు వాగ్దానాలను నిలదీయాలని పిలుపునిచ్చారు. కేవలం సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా, తమ హక్కుల కోసం క్షేత్రస్థాయిలో రాజకీయాలకు అతీతంగా యువత పోరాడాలని సూచించారు. విద్యావంతులైన యువత రాజకీయాల్లోకి రావడం, కనీస రాజకీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని, ప్రశ్నించే గుర్తుకుగా మారాలని కోరారు. దేశ ప్రగతి యువత శ్రమశక్తి పైనే ఆధారపడి ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తు కోసం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై





పివైఎల్ నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తూందని అన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, తన పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలను అరికట్టాలని, ఉచిత వైద్యం, ఉపాధిని ప్రాథమిక హక్కుగా గుర్తించాలని పి వై ఎల్ ఆధ్వర్యంలో యువత పాలకుల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా మిలిటెంట్ పోరాటాలను నిర్వహించాలని కోరారు. యువత చైతన్యవంతమై గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమాలను ఉద్ధృతం చేసేందుకు పివైఎల్ ఆధ్వర్యంలో నిరంతరం యువతను చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. మహాసభలకు ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జనార్ధన్, పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, డి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, జిల్లా కోశాధికారి పగడాల శివ, వీడియోస్ జిల్లా కార్యదర్శి ఆర్ ఉదయ్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జి నాగరాజు, నాయకులు గోరుగంటి ముత్యాలు, బాలకృష్ణ, పోతగళ్ళ నరసింహ, సర్వన్, వెంకటేష్, మల్లేష్, సుధాకర్, ఆకుల కృష్ణ, శిఖలం వెంకటేష్, మామిడాల భాను, గోరుగంటి నవీన్, శ్రీనాథ్, శివ, పాక నవీన్, తదితరులు పాల్గొన్నారు....

# పాడైన బ్రీత్ అనలైజర్ ను మార్చండి

## -ఆల్కహాల్ తాగకున్న -తాగినట్లు చూపిస్తుంది..

## -డిపోలో పరీక్షిస్తే 70ఎమ్/100ఎమ్ వచ్చింది..

## -పోలీస్ స్టేషన్లో పరీక్షిస్తే జీరో వస్తుంది..

## -లబోదిబో మంటున్న కార్మికులు..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆర్టీసీ శాఖలో డ్రైవర్లుగా పని చేసే రెగ్యులర్, హెయిర్ బస్ డ్రైవర్లు ఎవరైనా డ్యూటీలో చేరుతున్న సమయంలో డిపో ప్రధాన గేటు వద్ద ఉండే ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ డిజిటల్ బ్రీత్ అనలైజర్ తో ఆల్కహాల్ పరీక్ష చేస్తారు. ఒకవేళ ఆల్కహాల్ సేవించినట్లు నిర్ధారణ అయితే బ్యాడ్జి నంబర్, బస్సు నంబర్ తో సహా సంబంధిత డిపో మేనేజర్ కు సమాచారం అందిస్తారు. ఆల్కహాల్ సేవించి డ్రైవింగ్ చేయడం తీవ్రంగా పరిగణిస్తారు. రిపోర్టు ప్రింటును డ్రైవర్ కు ఇచ్చి. దీని కాపీని జిల్లా ఆర్ ఎం, డిప్యూటీ ఆర్ఎంలకు, జిల్లా కలెక్టర్కు పంపిస్తారు. కానీ ఆర్మూర్ ఆర్ టి సి బస్ డిపోలో గత నెలలో ఏం జరిగిందంటే ప్రైవేట్ హెయిర్ బస్సుల డ్రైవర్లకు, రెగ్యులర్ డ్రైవర్ కు డ్యూటీలో చేరే సమయంలో హెడ్ కానిస్టేబుల్ ఆర్టిసి డిజిటల్ బ్రీత్ అనలైజర్





తో పరీక్ష నిర్వహించగా మద్యం సేవించకున్న 70 ఎం జి/100 ఎంఎల్ రావడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. తాము మద్యం సేవించలేదు అని చెప్పిన వినకుండా వారిని విధుల నుండి తొలగించినట్లు తెలిసింది. రెగ్యులర్ డ్రైవర్ కు సైతం ఇలాగే రావడంతో వారు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి బ్రీత్ అనలైజర్ తో పరీక్ష చేయించుకుంటే జీరో రావడం తో ఆశ్చర్యానికి గురయ్యారు. తాము మందు సేవిస్తే పోలీస్ స్టేషన్లో ఎలా జీరో చూపించిందని వారు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. చుక్కమందు సేవించకున్న ఆర్టీసీ బ్రీత్ అనలైజర్ లో రీడింగ్ చూపించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. డ్యూటీలో చేరే డ్రైవర్లు బ్రీత్ అనలైజర్ లో ఏం చూపిస్తుందోనని భయం భయంతో పరీక్షలు చేయించుకుంటున్నట్లు తెలిసింది.

**మాకు తెలవదు జీరో రావాల్సిందే..?**

ఉద్యోగులు డ్యూటీలో చేరే సమయంలో నిర్వహించే ఆల్కహాల్ పరీక్షలో జీరో రావాల్సిందేనని అధికారులు మొండిపట్టు పడుతున్నారని, డిజిటల్ వస్తువులపై ఉన్న నమ్మకం ఆర్టీసీ సిబ్బందిపై పెట్టడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాడైన బ్రీత్ అనలైజర్ ఇంకా ఎంతమంది ఉసురుపోసుకుంటుందోనని, ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా బ్రీత్ అనలైజర్ ను మార్చాలని ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు అధికారులను కోరుతున్నారు.

# క్రషర్ మిషన్ పై అసత్య ఆరోపణలు తగవు

## ఎమ్మెల్యే ఐలయ్యకు క్రషర్ మిషన్ తో సంబంధం లేదు....



**రాజపేట ఏప్రిల్ 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలో గల క్రషర్ మిషన్ తో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యకు ఎలాంటి సంబంధం లేదని క్రషర్ మిషన్ నిర్వాహకులు వేణుగోపాలరావు, కర్నాటి శ్రీదేవి, యశ్వంత్, శ్రీహరి లు స్పష్టం చేశారు. మంగళవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ రాజకీయ స్వప్రయోజనాల కోసం క్రషర్ మిషన్ ని రాజకీయాలలోకి లాగొద్దని కోరారు. తాము ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజా ప్రతినిధిగా తమకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించి, సహాయ సహకారాలు తీసుకున్నామే తప్ప, ఆయనకు క్రషర్ మిషన్ తో ఇలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు....

# వారసంత స్థలాన్ని మార్చాలి...

## మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన మాజీ సర్పంచ్....



**ఆలేరు ఏప్రిల్ 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలోని ఆలేరు నుండి సిద్దిపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై ప్రతి మంగళవారం నాడు నిర్వహించే వారసంత వలన ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామ మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఆయన వారసంతా స్థలాన్ని మార్చాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వాహనాల రాకపోకలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బొడ్రాయి సమీపము నుండి రంగనాయక ఆలయం వరకు వారసంత నిర్వహించే వారిని గుర్తు చేశారు. క్రమక్రమంగా ఆ స్థలాన్ని ప్రధాన రహదారిపైకి తీసుకురావడం వలన సమీప గ్రామ ప్రజలు, ఇతర ప్రాంతాలకు చెందిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే వారసంత స్థలాన్ని మార్చి, ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు....

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పూర్తిగా కోవాలని లింగంపేట నూకాలమ్మ ఆలయంలో జనసేన ప్రత్యేక పూజలు



**గొలుగొండ ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ అనారోగ్యంతో శస్త్ర చికిత్స పొందిన నేపథ్యంలో ఆయన త్వరగా కోలుకోవాలని కోరుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర నాయకత్వంలో గొలుగొండ మండలం లింగంపేట నూకాలమ్మ ఆలయంలో జనసైనికులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వీరసూర్యచంద్ర మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే పవన్ కళ్యాణ్ అనారోగ్యం పట్ల తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా అభిమానులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో పాల్గొనాలని అందరూ ప్రార్థిస్తున్నారని పేర్కొన్నారు. శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తయ్యిందని, అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సనాతన ధర్మాన్ని కాపాడే పవన్ కళ్యాణ్‌ను ఆ ధర్మమే రక్షిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల జనసేన అధ్యక్షులు గండెం దొరబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు దేవి, సీనియర్ నాయకులు రేగుబల్ల సాంబమూర్తి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, యూత్ అధ్యక్షులు వాసం వెంకటేష్, మరిసా స్వామి నాయుడు, ఎలిశెట్టి సాయి కుమార్, పరవాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు టైలరింగ్ శిక్షణ ధ్రువీకరణ పత్రాలను అందజేత









**భువనగిరి ఏప్రిల్ 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సేర్ఫ్ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పోవర్టి) వారి సహకారంతో ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ భువనగిరిలో ఎంపవరింగ్ రూరల్ ఎస్ జి హెచ్ మహిళ గార్మెంట్ కటింగ్ సెల్ ఫర్ స్కూల్ యూనిఫామ్స్ నాలుగు రోజుల శిక్షణ పొందిన భువనగిరి, వలిగొండ, బీబీనగర్, యాదగిరిగుట్ట, రామన్నపేట, మోటకొండూర్, తుర్కపల్లి, బొమ్మలరామారం, రాజపేట తో పాటు వివిధ మండలాలకు చెందిన 200 మంది మహిళలకు మంగళవారం నాడు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి టి నాగిరెడ్డి, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి కే జంగారెడ్డిలో శిక్షణ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే నెలలో పాఠశాల విద్యార్థులకు దుస్తులు కుట్టించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా తాము నేర్చుకున్న పనిని వినియోగించుకొని పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రమణ, భువనగిరి ఎపిఎం మల్లేష్, ఉదిత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు పాశం అలివేలు, జనార్ధన్, మోత్కూర్ శిక్షణ అధికారి లక్ష్మీనారాయణ, శిక్షణ టీచర్లు పబ్బుల విజయ, గీత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు....

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

## సిపిఎం డిమాండ్....





**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 21. (అఖండభూమి న్యూస్):** ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం డిమాండ్ చేశారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని కప్రాయపల్లి గ్రామంలో ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రానికి రైతులకు తీసుకొచ్చిన ధాన్యపు రాశులను ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. గత 20 రోజులుగా రైతులు తమ పంటలను కోసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చారని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి, రైతుల ఖాతాలలో నగదును జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి పోనగాని బిక్షపతి, పిల్లలమర్రి సీతారాములు, కరుణాకర్ రెడ్డి, దేవరపల్లి శంకర్ రెడ్డి, కప్ప మచ్చ గిరి, గాధగాని మల్లేశం, రామ్ రెడ్డి, పిచ్చమ్మ, పద్మ, మంగమ్మ, లక్ష్మమ్మ, ఓకే మంగమ్మ, వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు....

# విప్లవ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

## బెల్లంపల్లిలో సివిక్ కాంట్రాక్టు కార్మికులకు నల్ల బ్యాడ్జీలు పెడుతూ నిరసన కార్యక్రమం



**బెల్లంపల్లి ఏప్రిల్ 21(అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా అమలు చేయడం ద్వారా కార్మికులకు ఉన్నటువంటి కనీసశీ వారి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ కూడా హరించిపోతుంది.ఈ యొక్క నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక వ్యతిరేకమైన కోడ్ లుగా ఉన్నవి కాబట్టి కాంట్రాక్ట్ సివిక్ కార్మికులకు ఈయాల్సిన వేతనాలు సక్రమంగా చెల్లించకుండా అలాగే హై పవర్ కమిటీ వేతనాలు,సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు సివిక్ కార్మికులపై ఒత్తిడి తీసుకురాకుండా వారికి చెల్లించే వేతనాలు సక్రమంగా చెల్లించాలని అలాగే,నాలుగు లేబర్ కోడ్ లను కేరళ,బెంగాల్,కర్ణాటక,రాష్ట్రాలలో ఉపసంహరించుకున్నారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా మోడీ ప్రవేశపెట్టిన 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని విప్లవ కార్మిక సంఘాల (జేఏసీ) ఆధ్వర్యంలో సివిక్ కాంటాక్ట్ కార్మికులకు నల్ల బ్యాడ్జీలు పెడుతూ నిరసన కార్యక్రమం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సివిక్ కార్మికులు అలాగే విప్లవ కార్మిక సంఘాల నాయకులు ఎం.పోచమల్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (ఏ ఐ ఎఫ్ టీ యు) అంబాల మహేందర్ (ఎస్ జీ కే ఎస్) సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, (టీయూసీఐ) గోగర్ల శంకర్ రాష్ట్ర నాయకులు,ఎన్నాం శంకర్ సింగరేణి గని కార్మిక సంఘం బెల్లంపల్లి రీజన్ నాయకులు,జిల్లాల మోహన్ తదితరులు పాల్గొన్నారు...

# తక్షణమే పాఠశాల ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి





**బెల్లంపల్లి ఏప్రిల్ 21(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని బలహన్ పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల 2002 వరకు మర్రి చెట్టు కింద పాఠాలు చెప్పేవారు, అప్పుడే పాఠశాలను ఎత్తివేశారు.ఈ సందర్భంగా సీపీఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ..ఈ గ్రామంలో గిరిజన ఆదివాసీలు సుమారుగ 50 కుటుంబాలు నివసిస్తున్నాయని, ఈ గ్రామంలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు 20 మంది ఉన్నప్పటికీ పాఠశాల లేకపోవడం చాలా బాధాకరమన్నారు.పిల్లలు చదువు కొరకు పడరాని పాట్లు పడుతున్నారని, సుమారుగా 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న రేచిని గ్రామానికి కాలినడకన వెళ్లి చదువుకోగా మరికొందరు తల్లిదండ్రులతో చేను పనులకు వెళుతున్నారు.పిల్లలు చదువులకు అష్ట కష్టాలు పడుతూ కాలినడకన వెళ్లి కొందరు విద్య సభ్యసించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంటి నుంచి పసి మొగ్గలు బడికి వెళ్లింది మొదలు తిరిగి ఇంటికి చేరేవరకు ఆయా తల్లిదండ్రులకు ఆందోళన తప్పడం లేదన్నారు.ఈ సమస్యను ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యను తక్షణమే పాఠశాల ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ పార్టీపై బిజెపి దుష్ప్రచారం

టి పి సి సి కార్యదర్శి శ్రీనివాస్ ఆరోపణ...



**ఆలేరు ఏప్రిల్ 21. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రతిపక్షాలపై బురద జల్లుతూ, రాజకీయ పొందేందుకు కుట్రలు చేస్తున్నదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం నాడు అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ మహిళ రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ప్రవేశపెట్టి, దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం చేసేందుకు ద్రోహం తలపెట్టిందని మండిపడ్డారు. ఉత్తరాది రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన అక్కడ ఎక్కువ ఎంపీ సీట్లను పెంచి, తక్కువ జనాభా ఉన్న దక్షిణాది రాష్ట్రాల అధికారాన్ని దెబ్బతీయడం కోసం మహిళా బిల్లును సాకుగా చూపుతూ పునర్విభజన బిల్లును ఆమోదం చేయించుకునేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు చేసిందని ఆరోపించారు. నరేంద్ర మోడీ కుట్రలను కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రతిపక్షాలు అడ్డుకోవడానికి జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. కాంగ్రెస్ మహిళా సమాజానికి వ్యతిరేకం అంటూ బిజెపి దుష్ప్రచారం చేయడం బిజెపి నిజస్వరూపానికి నిదర్శనమని చెప్పారు. అసలు మహిళ రిజర్వేషన్ బిల్లును తీసుకువచ్చిందే రాజీవ్ గాంధీ ప్రభుత్వ హయాంలో అన్న విషయాన్ని బిజెపి గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రతిభా పాటిల్, మీరా కుమారి వంటి మహిళలకు రాష్ట్రపతి, పార్లమెంటు స్పీకర్ పదవులకు ఎంపిక చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రులుగా ఉన్న కాలంలో మహిళల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన చరిత్ర కాంగ్రెస్కు ఉన్న విషయాన్ని బిజెపి నాయకులు తెలుసుకోవాలని సూచించారు. బిజెపి పార్టీని నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. ఎక్కువ స్థానాలను ఉత్తరాది రాష్ట్రాలలో పెంచుకోవడం ద్వారా మరోసారి కేంద్రంలో అధికారంలోకి రావాలన్న బిజెపి కుట్రలను కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రతిపక్షాలు సాగనివ్వాలని స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన జోష్యం చెప్పారు.

## ముండ్ల పొదలను తొలగించాలని సర్పంచ్ అరే నీ నర్సయ్యకు వినతి పత్రం అందజేసిన గ్రంథ లయపాలకురాలు



**కామారెడ్డి జిల్లా ప్రశాంతి ; ఏప్రిల్ 21 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దొమకొండ మండల కేంద్రంలో స్థానిక గ్రంథాలయం ముందు ఉన్న ఆనంద భవనం ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లు తొలగించి పరికరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవలెనని వినతి దోమకొండ గ్రంథాలయ కురాలు మౌనిక స్థానిక సర్పంచ్ అరేనీ నరసయ్యకు వినతి పత్రం అందజేశారు. దొమకొండ శాఖ గ్రంథాలయం ముందు గల గడికోటకు సంబంధించిన ఆనంద భవనం ప్రాంగణం ప్రస్తుతం నిర్లక్ష్యంగా ఉండుట వలన పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లు మొక్కలు విస్తారంగా పెరిగి ఉన్నాయని చూడకు వాటిని తొలగించాలని కోరారు. విషపూరిత పాములు , ఇతర ప్రమాదకర జంతువులు ఆ ప్రదేశంలో నివాసం ఏర్పరచుకుని, తరచూ గ్రంథాలయం వైపు వస్తున్నాయి. దీని వలన గ్రంథాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పాఠకులు భయాందోళనలకు గురవుతున్నారనీ అని అన్నాడు. ముఖ్యంగా విద్యార్థులు, యువత తీవ్ర అసౌకర్యాన్ని, భయాన్ని అనుభవిస్తున్నారనీ ఆరోపించారు.గ్రంథాలయం అనేది విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునే స్థలం కావాలన్నారు.వెంటనే చర్యలు తీసుకోవలన్నారు. సర్పంచ్ ఐరన్ నర్సయ్యను శాలువాతో సన్మానం చేశారు. వారి వెంట దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, యువతపాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలి

సిపిఎం డిమాండ్....




**భువనగిరి ఏప్రిల్ 21. (అఖండభూమి న్యూస్):** ప్రభుత్వం వెంటనే దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, ధాన్యం కొనుగోలు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం డిమాండ్ చేశారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన ధాన్య రాజులను ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 20 రోజులుగా రైతులు తమ పంటలను కోసి, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు దాన్యాన్ని తరలించి, రాసులు పోసారని గుర్తు చేశారు. రైతాంగం తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యానికి ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారి ధాన్యాన్ని పరిశీలించి, నిర్ణయించిన వెంటనే రైస్ మిల్లుల యాజమాన్యాలు కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారి చూశాక రైస్ మిల్ యాజమానులు గతంలో తేమ, తాలు వంకతో బస్తాకు కిలో నుండి రెండు కిలోల వరకు ధాన్యాన్ని మినహాయించుకునే వారని చెప్పారు. రైస్ మిల్లుల దోపిడిని అధికారులు అరికట్టాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలు వచ్చి, రైతులను ఇబ్బందులకు గురి చేయకముందే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, కొనుగోలు చేయడం వలన రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఐకెపి కేంద్రాలలో రైతులకు, కూలీలకు కనీస వసతులు లేవని ఆరోపించారు. ఐకెపి కేంద్రాలలో వెంటనే మౌలిక వసతులను ఏర్పాటు చేసి, రైతులకు, హమాలీలకు కావలసిన సుతిలి, గోనె సంచులను విడుదల చేసి, రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే రైతాంగ సమస్యలను దృష్టిలో పెట్టుకుని దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్, శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, నాయకులు ఎదునూరి వెంకటేశం, కడారి కృష్ణ, బొల్లెపల్లి స్వామి, గంగనబోయిన బాల నరసింహ, పిట్టల వెంకటేశం, బోల్లెపల్లి పరమేష్, రైతులు బోయపల్లి ప్రవీణ్ రెడ్డి, ముంత లింగస్వామి, రాయపురం రాములు, కడారి ఇందిరా, కృష్ణవేణి, బాలమని, వెన్నెల, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



**బెల్లంపల్లి ఏప్రిల్ 21(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లిలో దళిత రత్న అవార్డు గ్రహీతలనుసన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఎస్సి.ఎస్టీ కమిషన్ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్,రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మాదిగ హక్కుల దండోరా జిల్లా ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజానర్సు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ సమాజంలో దళిత అణగారిన వర్గాలపైన జరుగుతున్న అగ్రకుల దాడులు,పరువుహత్యలు,అత్యాచారాలు, మానభంగాలుబహిష్కరణలపై ఎప్పటికప్పుడు ఖండిస్తూ అణగారిన వర్గాలకు అండగా నిలబడి,వారి ఆత్మ గౌరవం కోసం జాతిని చైతన్య పరుస్తూ,సామాజిక ఉద్యమాలు చేస్తూ,జాతి ఐక్యత కోసం కృషి చేస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి డా.బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాన్ని పురస్కారంచూకొని,రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని రవీంద్ర భారతి కళావేదికలో రాష్ట్ర ఎస్సి,ఎస్టీ దివ్యాంగుల శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షుడు దండు సురేందర్ మాదిగ చేతుల మీదుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న దళిత రత్న అవార్డును అందుకున్న మాదిగ హక్కుల దండోర నాయకులు,మన బెల్లంపల్లి పట్టణానికి చెందిన గంగారపు రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, అకునూరి రాజ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎనగందుల శివాజీ లను పట్టణ అధ్యక్షుడు అలాగే బెల్లంపల్లి నియోజక వర్గం చాకేపల్లి చెందిన గోగర్ల శేఖర్ జిల్లా అధికార ప్రతినిధికి ఇవ్వడాన్ని స్వాగతిస్తూ వారిని అభినందిశీ చారు.అలగే ఈ అవార్డు మరింత మీ బాధ్యతను పెంచిందని,బాధ్యతయుతంగా అణగారిన వర్గాలకు అండగా నిలిచి ప్రజల మన్ననలను పొంది మరిన్ని అవార్డు లను అందుకోవాలని వారన్నారు...

## సన్నబడాలని ఉందా? ఈ సంప్రదాయ పిండితో బరువు తగ్గడం ఎంత ఈజీనో



శరీర బరువు అదుపులో ఉంచుకోవాలని ఆశించేవారికి శుభవార్త! మన సంప్రదాయ భారతీయ ఆహారంలో ఒక అద్భుతమైన పోషకాహారం ఉంది. అదే సత్తు. కేవలం రుచిలో గొప్పదైన ఈ ఆహారం, బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ప్రొటీన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే సత్తు, మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతూనే బరువును నియంత్రించడంలో ఎలా సాయపడుతుందో ఇప్పుడు చూద్దాం. సత్తు, శనగలు లేదా ఇతర పప్పులను ఎండబెట్టి, వేయించి, మెత్తగా చేసిన పిండి. ఇది ప్రొటీన్, ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలతో నిండిన సంప్రదాయ భారతీయ సూపర్‌ఫుడ్. బరువు తగ్గాలనుకునేవారికి సత్తు గొప్ప ఎంపిక. ఇది త్వరగా కడుపు నింపుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. దీనితో అనవసరమైన చిరుతిళ్లు తగ్గించుకోవచ్చు, బరువు తగ్గించే ఆహారంలో ఇది ఉత్తమమైనది.

**అధిక ప్రొటీన్:**

సత్తులో ఉండే ప్రొటీన్ కండరాల నిర్మాణానికి సాయపడుతుంది, ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీంతో అనవసరంగా తినడం తగ్గుతుంది, బరువు తగ్గడానికి ఇది కీలకం.

**ఫైబర్ పుష్కలం:**

సత్తులో గల ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కడుపు ఉబ్బరం, మలబద్ధకం నివారిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ పోషకాలను సరిగా గ్రహిస్తుంది, జీవక్రియ మందగించడం వల్ల వచ్చే బరువు పెరుగుదలను అడ్డుకుంటుంది.

**జీవక్రియను పెంచుతుంది:**

ఐరన్, మెగ్నీషియం, కాల్షియం లాంటి ముఖ్యమైన పోషకాలు సత్తులో ఉంటాయి. ఇవి జీవక్రియ ప్రక్రియలకు మద్దతు ఇస్తాయి. జీవక్రియ పెరిగితే క్యాలరీలు సమర్థంగా ఖర్చవుతాయి, వేగంగా బరువు తగ్గవచ్చు.

**రక్తంలో చక్కెర నియంత్రణ:**

సత్తుకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంది. అంటే ఇది శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తుంది, రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగడాన్ని, తగ్గడాన్ని నివారిస్తుంది. స్థిరమైన రక్తంలో చక్కెర ఆకలి బాధలను నియంత్రిస్తుంది, ఎక్కువగా తినే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**శరీర శుద్ధికి సాయం:**

సత్తు సహజమైన డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది, శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపుతుంది. శుభ్రమైన వ్యవస్థ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, జీవక్రియను పెంచుతుంది, వ్యర్థాలను సమర్థంగా తొలగించడం ద్వారా బరువు తగ్గడానికి సాయపడుతుంది.

**తక్కువ క్యాలరీలతో శక్తి:**

అధిక క్యాలరీల ప్రాసెస్ చేసిన ఆహారాలకు భిన్నంగా, సత్తు సహజమైన శక్తి బూస్టర్. ఇది అనవసరమైన కొవ్వులు, చక్కెరలు లేకుండా నిరంతర శక్తిని అందిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఇది అద్భుతమైన పానీయం.

**బరువు తగ్గడానికి సత్తును ఐదు మార్గాల్లో తినవచ్చు:**

**సత్తు పానీయం:**

రెండు చెంచాల సత్తును ఒక గ్లాసు నీరు, చిటికెడు ఉప్పు, నిమ్మరసం కలుపాలి. ఈ పానీయం తక్కువ క్యాలరీలతో, ప్రొటీన్‌తో నిండి ఉంటుంది, గంటల తరబడి కడుపు నిండుగా ఉంచుతుంది. ఉదయం దీనిని తాగడం వల్ల జీవక్రియ నియంత్రణలో ఉంటుంది, రోజు మొత్తం ఆకలి తగ్గుతుంది.

**సత్తు మజ్జిగ:**

సత్తును మజ్జిగ, జీలకర్ర పొడి, నల్ల ఉప్పుతో కలిపి తాగాలి. ఇది ప్రొటీన్ నిండిన, జీర్ణక్రియకు అనుకూలమైన పానీయం. మజ్జిగ జీర్ణక్రియకు, గట్ ఆరోగ్యానికి సాయపడుతుంది, సత్తు ప్రొటీన్, ఫైబర్ అందిస్తుంది. సత్తు రోటి లేదా పరాటా: సత్తును గోధుమ పిండితో కలిపి పోషకమైన రోటి లేదా పరాటా చేయాలి. ఈ కలయిక నిరంతర శక్తిని అందిస్తుంది, ఆకలి బాధలను తగ్గిస్తుంది, ఎక్కువగా తినకుండా చేస్తుంది.

**సత్తు లడ్డూ:**

**సత్తును బెల్లం, కొద్దిగా నెయ్యి కలిపి లడ్డూలు చేయాలి. ఈ ఆరోగ్యకరమైన శక్తి లడ్డూలు తీపి కోరికలను తీరుస్తాయి, బరువు పెరగకుండా చూస్తాయి. చక్కెర చిరుతిళ్లకు ఇది మంచి ప్రత్యామ్నాయం.**

**సత్తు చిల్లా:**

సత్తు, తరిగిన కూరగాయలు, మసాలా దినుసులతో పిండి కలిపి పాన్‌కేక్‌లా కాల్చాలి. ఈ ప్రొటీన్ అధికంగా ఉండే వంటకం తేలికైనది, కడుపు నింపేది. ఇది ముఖ్యమైన పోషకాలను అందిస్తూ క్యాలరీల తీసుకోవడాన్ని నియంత్రిస్తుంది. ఈ వివిధ రూపాల్లో సత్తును రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గించవచ్చు, అదే సమయంలో సరైన పోషణను, శక్తిని పొందవచ్చు.

## వంట రుచిని పెంచే ఆరోగ్య నిధి చింతపండు ప్రయోజనాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు







చింతపండును రోజువారీ వంటలలో ఉపయోగిస్తే దాని నుండి మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు. చింతపండులో విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. చింతపండును రోజూ తినడం ద్వారా, అనేక ప్రాణాంతక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం.. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది.

1 / 5

చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు. చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు.





2 / 5

షుగర్ ఉన్న వాళ్లు చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావుషుగర్ ఉన్న వాళ్లు చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావు.

3 / 5

జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది.

4 / 5

చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది. చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది.

## దోతిగూడెం, అంతమ్మ గూడెం గ్రామాలలో గల రసాయన పరిశ్రమలను ఎత్తివేయాలి

సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు డిమాండ్...







**భూదాన్ పోచంపల్లి ఏప్రిల్ 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భూతాన్ పోచంపల్లి మండలంలోని దోతిగూడెం, అంతమ్మ గుడం గ్రామాలలోని రసాయన పరిశ్రమల వలన ప్రజల ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ అన్నారు. మంగళవారం నాడు దోతిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రసాయన పరిశ్రమలను తొలగించాలని చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రసాయన పరిశ్రమల వ్యర్థాలు భూమిలోకి వెళ్లి, నీటిలో కలిసి, భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని చెప్పారు. ఈ కలుషిత నీటితో అనేక సమస్యలు, ఆరోగ్య సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రసాయన పరిశ్రమల కాలుష్యం వలన ప్రజలకు క్యాన్సర్, చర్మవ్యాధులు, కిడ్నీ సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమల వ్యర్థ జలాలతో వ్యవసాయం సైతం దెబ్బతిని, పంట దిగుబడి తగ్గుతుందని తెలిపారు. దోతిగూడెం, అంతమ్మ గూడెం గ్రామాలలో 200 ఎకరాలకు పైగా రైతులు ప్రతి పంటకు పంటలు నష్టపోతున్నారని అన్నారు. ఈ రసాయన పరిశ్రమల వల్ల పాడి రైతులు, కూరగాయల రైతులు, పండ్ల తోటల రైతులతోపాటు గీతా కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రసాయన పరిశ్రమల వల్ల నిత్యం ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. రసాయన పరిశ్రమల వలన నిత్యం ప్రజలు ఆందోళనకు గురవుతూ తమ జీవనోపాధి, జీవితాలను కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారని చెప్పారు. పరిశ్రమల యాజమాన్యాలు పరిశ్రమలలో నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చిన రీతిలో వాయు కాలుష్యాన్ని, జల కాలుష్యాన్ని పెంచుతున్నారని ఆరోపించారు. పరిశ్రమల యాజమాన్యాల ఆగడాలను అరికట్టాల్సిన రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. తక్షణమే రెండు గ్రామాలలో ఉన్న 11 రసాయన పరిశ్రమలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, మాజీ మండల కార్యదర్శులు పగిళ్ల లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, శాఖ కార్యదర్శి ముద్దం సత్తయ్య, నాయకులు గుర్రం రామచంద్రారెడ్డి, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పొన్నమోని కృష్ణ, పగిళ్ల వేణుగోపాల్ రెడ్డి, యాస మల్లారెడ్డి, పగిళ్ల పాండు రెడ్డి, చక్క రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు....